POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

# BADAR

The weekly Telugu magazine. QADIAN

సంపుటి 3

సంచిక 5

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

01 ఫిబ్రవరి 2018, 15 రబిఉస్సాని 1439 హి.ఖ, 01 తబ్లీఘ్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**వాస్తవమేమనగా సజీవ దైవపు జీవనప్రాయమైన నిదర్శనాలను చూడనంత వరకు మానవుని హృదయం నుండి షైతాన్ బయటి వెళ్ళదు. అంతేగాకా స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసానం కూడ వారి హృదయంలోకి ప్రవేశించదు. దేవుని అస్థిత్వంపై పూర్తి నమ్మకం కూడ కలుగదు. ఈ పరిశుద్ధమైన, పరిపూర్ణమైన ఏకేశ్వరోపాసానం కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే లభించును.**

**ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసానం కేవలం ప్రవక్తల ద్వారనే లభిస్తుందని నిశ్చయముగా గ్రహించుము. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్ నాస్తికులకు, ధార్మిక రహిత ప్రజలకు కొన్ని వేల ఆకాశ నిదర్శనములను చూపించి దేవుని అస్థిత్వంపై వారికి నమ్మకం కల్గించిరి. నేడు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వచ్ఛముగా, సంపూర్ణముగా అనుసరించువారు ఇట్టి నిదర్శనములను నాస్తికులకు చూపించడం జరుగుతుంది. వాస్తవమేమనగా సజీవ దైవపు జీవనప్రాయమైన నిదర్శనాలను చూడనంత వరకు మానవుని హృదయం నుండి షైతాన్ బయటి వెళ్ళదు. అంతేగాకా స్వచ్ఛమైన ఏకేశ్వరోపాసానం కూడ వారి హృదయంలోకి ప్రవేశించదు. దేవుని అస్థిత్వంపై పూర్తి నమ్మకం కూడ కలుగదు. ఈ పరిశుద్ధమైన, పరిపూర్ణమైన ఏకేశ్వరోపాసానం కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారనే లభించును.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 269)**

**(123వ జల్సా సాలాన ఖాదియాన్ యొక్క సంక్షిప్త నివేధిక. (ప్రారంభరీత్య 126వ జల్సా)**

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రధముగా 123వ వార్షిక జల్సా నిర్వాహణ.

**ముస్లిం టెలివిజన్ ఆఫ్ అహ్మదియ్య ద్వారా జల్సాలో పాల్గొన్న వారిని ఉద్దేశించి జల్సా ముగింపు కార్యక్రమములో ప్రత్యక్ష ప్రసారంలో సయద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.**

**+ 44 దేశాల ప్రతినిధులు, 20,48 మంది అహ్మదీయ సభ్యులు జల్సాలో పాల్గొనడం.**

**తహొజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాఆన్ బోధనలు, దైవనామ స్మరణలతో, ఉలమాల ఉపన్యాసాలతో అలరించిన వాతావరణం.**

అల్ హంద్ లిల్లాహ్. జల్సా సాలాన ఖాదియాన్ విశాల మైదానమైన బుస్తానే అహ్మదియ్యలో దివి 29,30,31 డిసెంబర్ 2017 తేదిలలో విజయవంతముగా నిర్వహించడం జరిగింది. ప్రపంచపు 44 దేశాల నుండి అహ్మదీయ ప్రతినిధులు ఈ జల్సాలో పాల్గొనగా, జల్సాలో పాల్గొన్న వారి సంఖ్య పూర్తిగా 20,048 మంది అని తెలియజేయడం జరుగుతుంది. నిర్ణయిత జల్సా తేదీలకు చాలా రోజులు ముందు నుండే జల్సా ఏర్పాట్లు ప్రారంభించడం జరుగుతుంది. దారులను, వాడలను, సందు గొందులను శుభ్రము చేయడం జరిగింది. విద్యుత్ నిర్వాహనాధికారుల సహకారంతో వాడ వాడలో వీది లైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బెహిస్తి మఖ్బర, దారుల్ మసీహ్, మస్జిద్ అక్సా, మస్జిద్ ముబారక్, మినారతుల్ మసీహ్‌పై కూడ విద్యుత్ దీపాలంకరణ చేయడం జరిగింది. ఆ వెలుగులతో పట్టణమంతయు పెళ్లి కూతరు వలే గోచరించ సాగింది. వారం రోజులు ముందు నుండే అతిథులు ఖాదియాన్ చేరుకోవడం ప్రరంభించిరి. జల్సా తేదీలు సమీపించిన కొలది ఖాదియాన్ దారుల్ అమాన్ యొక్క సౌంధర్యము రెంటింపు అవుతుపోయినది. చివరికి జల్సా తేదిలలో సమూహాలకు సమూహాలతో నలువైపుల తిరుగుచున్న అతిథుల బృంధాలతో ఖాదియాన్ సౌందర్యము గతంలో కన్న నాలుగు రెట్లు అధికముగా గోచరించసాగింది.

**కార్యకర్తల సమావేశం, నిర్వాహణ ఏర్పాట్ల పరిశీలన:**

తేది 25 డిసెంబర్ 2017నుండి జల్సా సాలాన కార్యకలపాలను అధికారికముగా ప్రారంభించుటకై ఒక సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశానికి గౌ॥ ముహమ్మద్ ఇనాం ఘోరి గారు నాజిర్ ఆలా, సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ గారు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో హుజూర్ అన్వర్ ప్రతినిధి స్థాయిలో జల్సా నిర్వాహణ ఏర్పాట్లను, కార్యకర్తల విధుల విభాగాలను పరిశీలించిరి.

ఉదయం గం॥ 10:30 ని॥ జల్సా ప్రాంగణం బుస్తానే అహ్మదియ్యలో ఈ సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. ముందుగా ప్రతినిధుల వారు కార్యకర్తల, నిర్వాహణ అధికారులతో కరచాలం చేసిరి. ఈ సమావేశం పవిత్ర ఖుర్‌ఆన్ పఠనంతో ప్రారంభించగా, గౌ॥ ముర్షిద్ అహ్మద్ దార్ గారు పవిత్ర ఖుర్‌ఆన్‌ను మధురమైన స్వరంతో చదివి, అనువాదమును కూడ వినిపించిరి. ఆ తరువాత నాజిర్ ఆలా గారు కార్యకర్తలను, నిర్వాహణ అధికారులను ఉద్దేశిస్తూ ప్రసంగించిరి. వారు తమ ప్రసంగంలో కార్యకర్తలందరిని యంత్రపు భాగాలని వర్ణించుతూ, భాగాలన్ని సరిగా పని చేసినప్పుడే యంత్రము సత్ఫలితాలు ఇచ్చునని తెల్పిరి.

**(రాబోవు సంచికలో)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:- (మూడవ భాగం)**

**వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయడం.**

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**
(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాత)

పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లో లభించే మార్గదర్శనమును పరిశీలించినచో దైవ సామిప్యమును, దైవ ప్రీతిని పొందుటకు కావలసిన ఖచ్చితమైన, నమ్మకమైన మార్గం కేవలం ఆర్థిక త్యాగం చేయడమే నని స్పష్టముగా తెలుస్తుంది. ఆ ఆర్థిక త్యాగాల వలన త్యాగము చేయువారికి ఒకవైపు అల్లాహ్ ప్రీతి లభించడంతో పాటు, మరోవైపు అలాంటి స్వచ్ఛమైన దైవ దాసులకు ఈ ప్రపంచములోనే దయామయుడు, కరుణా మయుడైన అల్లాహ్ అధికముగా అనుగ్రహించడం మొదలు పెట్టును. తన సన్నిధి నుండి వారి ఒడిని తన అనుగ్రహాములతో నింపును. అసంఖ్యాకముగా అనుగ్రహించును. వారి కష్టాలను, బాధలను దూరం చేయును. వారి జీవితంలోనే శుభములను చేకూర్చును. ఇవియే గాకుండా వారికి వారి జీవితంలోనే స్వర్గమయమైన జీవితమును ప్రసాధించును. అంతేగాకా స్వయముగా తానే వారి సంరక్షణ బాధ్యతలను చేపట్టును. వారి అవసరాలను తీర్చును. ఆర్థిక త్యాగం చేయువారికి పరలోకములో స్వర్గం అనుగ్రహించెదనని ఖచ్చితమైన వాగ్దానము అల్లాహ్ చేసినాడు. అందులో ఎలాంటి సంశయం లేదు.

**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం యొక్క పవిత్ర ఉపదేశములు:**

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ రచనలలో, బోధనలలో దైవ మార్గంలో ఖర్చు చేయు విషయంను గూర్చి ఎంతో విపులీకరించిరి. అంతేగాకుండా తమ అనుచరులకు దాని ప్రాముఖ్యత మరియు ప్రాధాన్యత, ఆవశ్యకతను గూర్చి తెలియజేస్తూ ఈ మార్గంలో ముందుకు రావాలని సూచించడం జరిగింది. ఆ అనంత సంపధలో నుండి కొన్నింటిని ఉదాహరణగా నేను మీ ముందు ప్రస్తావించెదను.

విజ్ఞానము, వివేకము, ఆధ్యాత్మిక ప్రభావం దృష్ట్యా ఆ ఉపదేశములకు ఎంతో ప్రాధాన్యత గలదు. కావున వాటికి తమ హృదయంలో చోటు కల్పించేవారి అవసరం మాత్రమే నేడు గలదు. వారు (అ) ఇట్లనిరి: “ అల్లాహ్ తాలా మార్గంలో తమ శక్తి సామార్థ్యములన్నింటిని జీవం ఉన్నంత కాలము అర్పించడమే స్వచ్ఛమైన ఇస్లాం. సత్ఫలితముగా పావనమైన జీవితంనకు అర్హులగుదురు గాకా!.

(అల్ హకం, సంపుటి 4, సంఖ్య 29, తేది ఆగస్టు 16, 1900. పుట 3, మల్ఫూజాత్ సంపుటి 2, పుట 90)

“ స్వచ్ఛముగా భోగభాగ్యముల నిచ్చువాడు అల్లాహ్‌యే. అతనిపై నమ్మకంను కల్గి ఉన్న వ్యక్తి ఏనాడు సిరిసంపదల నుండి దూరం కాడు. అతడు వివిధ మార్గాల ద్వారా, వివిధ ప్రాంతాల నుండి తనపై మక్కువను పెంచుకునే వారికి సిరిసంపదలను అందించును. నాపై నమ్మకంను కల్గిన వారికి, నాపై విశ్వసనీయత ఉన్నవారికి నేను ఆకాశము నుండి వర్షింపజేయును. వారి పాదాల క్రింది నుండి బహిర్గతము చేయుదును. అందుకే ప్రతి ఒక్కరు దేవునిపై నమ్మకమును పెంచుకోవాలి. ”

( మల్ఫూజాత్ సంపుటి 9, పుట 360)

“ ఏ వ్యక్తి...... అత్యవసర కార్యములలో ధనమును ఖర్చు చేయు వ్యక్తి ధనములో తరుగుదల వచ్చునని నేను భావించడం లేదు. పైగా అతని ధనములో శుభములు కల్గును. అందుకే అల్లాహ్ తాలాపై పూర్తి నమ్మకాన్ని పెంచుకొని, పూర్తి సుగుణాలతో, ధైర్యముతో, సహాసంతో ముందుకు సాగగలరు, ఇదే దైవ మార్గంలో ఖర్చు చేయు సరైన సమయం. ఆ తరువాత వచ్చు కాలంలో ఒక బంగారు పర్వతమును దైవ మార్గములో ఖర్చు చేసినను నేడి చేసిన కొన్ని పైసల త్యాగమునకు అది సరితూగదు. .... తమ ప్రియమైన ధనమును అతని మార్గములో ఖర్చు చేయువారే ఈ జమాఅత్‌లో చేరిన వారని భావించబడునని అల్లాహ్ తాలా నిశ్చయముగా పదే పదే తెలుపెను.

మీరు ఒకే కాలములో ధనమును మరియు దేవున్ని రెండింటిని ప్రేమించడం అనేది సాధ్యము కాని విషయం. కేవలం ఒకదానిని మాత్రమే ప్రేమించగలరు. కావున అల్లాహ్‌ను ప్రేమించు వారే అదృష్టవంతులు. ఒకవేళ ఎవరైనా మీలో దేవున్ని ప్రేమించి, అతని మార్గంలో ధనమును ఖర్చు చేసినచో అతని ధనములో ఇతరుల కన్న అధికముగా సంవృద్ధి కల్గునని నేను భావిస్తున్నాను. ఎందుకనగా ధనము స్వయముగా రాదు. అది కేవలం దేవుని అనుమతితో వచ్చును. కావున దేవుని కోసం తన ధనములో కొంత భాగాన్ని వదిలి వేయువారు తప్పకుండా ఆ భాగమును తిరిగి పొందెదరు. కాని ధనమును ప్రేమించి, దైవ మార్గంలో చేయవలసిన సేవ చేయని వ్యక్తి ఒకరోజు తప్పక తన సర్వస్వంను కోల్పోవును.

మీ ప్రయత్నాల వలన ధనము వచ్చునని ఆలోచించకుము. అది కేవలం దేవుని అనుమతితోనే వచ్చునని గుర్తుంచుకొనుము. అదే విధముగా మీరు కొంత ధనమును అతని మార్గంలో ఖర్చు చేసి, లేదా ఏదేని కార్యమును నెరవేర్చి అల్లాహ్‌పై, అతని ప్రవక్తపై ఉపకారము చేశానని భావించుకొనకుము. అతడు మీకు సేవ చేయు భాగ్యము కల్పించడమే అతడు మీకు చేసిన ఉపకారమని తెలుసుకొనుము. అల్లాహ్ మీ సేవలకు అతీతుడని నేనే పదే పదే తెల్పుచున్నాను. అతడు మీకు సేవచేయు అవకాశమును కల్పించడమే అతని అనుగ్రహము. (మజ్మూఆ ఇస్తిహారాత్, సంపుటి 3, పుట 497-498)

“ లోభితనం, విశ్వాసం రెండు ఒకే హృదయంలో ఏకము కాలేవని నేను నమ్ముచున్నాను. స్వచ్ఛమైన మనస్సుతో అల్లాహ్‌ను విశ్వసించు వ్యక్తి కేవలం తన ఇనుప పెట్టెలో దాచుకున్న ధనమును తన ఆస్థిగా భావించడు. అతడు దేవుడిచ్చిన సంపధలన్నింటిని ఆస్థిగానే భావించును. సూర్యకిరణాల వలన అంధాకారం తొలిగిపోయినట్లుగా అతని లోభితనం కూడ దూరం మగును..... ఆ సమయంలో మీరు ఏదేని సత్కార్యము చేసినను, లేదా ఆ సమయంలో ఏదేని సేవ అందించినను. తమ విశ్వసనీయతపై ముద్రను వేసుకున్న వారగుదురు. ఫలితముగా మీ వయస్సు పెరిగి పోవును. మీ సిరిసంపధలలో శుభములు కల్గును.”

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి 3, పుట 498)

“ నేడు ఇస్లాం ధర్మమునకు ప్రాణం పోయడమే నా దృష్టిలో ముఖ్యమైన కర్తవ్యము. ఇస్లాంకు అన్ని రకాల సేవల అవసరం గలదు. దాని అవసరాల రీత్య మనము మరే అవసరానికి ప్రాధాన్యతను ఇవ్వలేము. ...... నేడు అత్యవసరముగా మనము చేయవలసినదేమనగా సాధ్యమైనంత వరకు, శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు ఇస్లాంకు సేవ చేయడమే. ఇస్లాం పునర్జీవనం కోసం సాధ్యమైనంతగా ఖర్చు చేయవలసి ఉండును.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 327)

“ తమను తాము బైఅత్ చేసిన వారిలో లెక్కించుకొను వారందరు నేడు తన ధనముతో ఇస్లాంకు సేవ చేయగలరు. బైఅత్ చేసిన ప్రతి వ్యక్తి తనకు సాధ్యమైనంత వరకు సహాయము చేయవలెను. తద్వారా అల్లాహ్ తాలా కూడ వారికి సహాయం అందించును. .... ప్రతి వ్యక్తి యొక్క స్వచ్ఛత అతని సేవ ద్వారానే గుర్తించబడుతుంది. ప్రియులారా! ఇది ధర్మము కొరకు, ధార్మిక లక్ష్యయాల కోసం సేవ చేయు సమయం. ఈ అవకాశమును అదృష్టముగా భావించుము. దీనిని వదులుకున్నచో మరెన్నడు అవకాశం లభించదు.”

(కిస్తియే నూహ్, రూహాని ఖజయిన్ సంపుటి 19, పుట 83)

“ ధనమును అతిగా ప్రేమించకుము. ఎందుకనగా మీరు ధనమును వీడనిచో ధనము మిమ్ము వీడు సమయం వచ్చును.”

(మజ్మూఅ ఇస్తిహారాత్ సంపుటి3, పుట 318)

**(రాబోవు సంచికలో)**

# జుమా ప్రసంగము

ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ముందంజ వేయువారు, ఆధ్యాత్మికతలో అందరికన్న గొప్ప స్థాయిలో కలిగిన వారు. తమ విశ్వాస ప్రామాణికములో, అల్లాహ్ తాలా ఆదేశానుసారం ఆచరించుటలో ఇతరులను వెనుకంజలో వేసినారరు. వీరు అందరికన్న ముందు విశ్వాసంను ప్రకటించిరి. తమ నడవడికను తరువాతి తరాల వారికి ఆదర్శముగా నిలిపిరి. తద్వారా ఇతురులు కూడ వారిని అనుసరించవచ్చును. కనుక ఇచట అల్లాహ్ తాలా అనుచర వర్గమును భావితరాల వారికి ఆదర్శముగా ప్రస్తావించెను.

అందుకే అల్లాహ్ తాలా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఇంతటి అద్భుతమైన స్థానమును కల్పించెను. వారిలో ప్రతి ఒక్కరు మనకు మార్గదర్శులు. అనుచరవర్గీయుల గౌరవ, మర్యాదలు, వారితో అల్లాహ్ సంతృప్తి చెందడం, వారు అల్లాహ్ తో సంతృప్తి చెందు విషయమును వివరిస్తూ ఒక చోట హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "అనుచర వర్గీయులు అల్లాహ్ తాలా మరియు ఆం హ్రజత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం మార్గంలో చూపిన స్వచ్ఛత వలన వారికి రజియల్లాహ్ అనుహుం వ రజూ అనుహ్ అనగా అల్లాహ్ తాలా వారితో సంతృప్తి చెందెను, వారు అల్లాహ్‌తో సంతృప్తి చెందిరి. అనే బిరుధు లభించినది. అనుచర వర్గీయులకు దక్కిన గౌరవంలో ఇది అత్యంత అరుదైన గౌరవం. ఈ గౌరవ విశిష్టత, అద్భుతమును పదాలలో వర్ణించెము."

తమ అంతరాత్మను కూడ సంస్కరించుకోవాలి. దానిని కూడ హద్దులో పెట్టుకోవాలి. దానికి కూడ శిక్షణ ఇవ్వాలి. అందుకే మానవుడు, ఒక స్వచ్ఛమైన విశ్వాసి తమ ఆచరణల ద్వారా, విజ్ఞానం ద్వారా అభివృద్ధి చెందుటకు ప్రయత్నించినప్పుడు మరియు తన ఆత్మను తన ఆధినంలో పెట్టుకున్నప్పుడు మాత్రమే రిబాత్ జరుగుతుంది.

ఆ వ్యక్తి హ్రజత్ అలి (ర) విశిష్టతలను వర్ణించుతూ, వారు ఎంతో సహనశీలురు. నిశ్చలత్వం గల వారు, న్యాయబద్ధమైన విషయాలను సంభాషించేవారు. న్యాయమైన తీర్పును ఇచ్చేవారు. వారి నుండి విజ్ఞాన చెలిమలు వెలువడుతుండేవి. వారి ప్రావీణ్యత నలువైపుల నుండి బహిర్గతమయ్యేది. ప్రపంచము మరియు దాని అందచందాలను మృగలక్షణంగా భావించేవారు. రాత్రివేళతో అమితమైన అభిమానంను కల్గి ఉండేవారు. అనగా వృదాగా ప్రపంచ కార్యకలాపాలలో మునిగిపోయే బదులు, రాత్రివేళలో అధికముగా ఆరాధనలు చేయుటకు ఇష్టపడేవారు. వారు ఎక్కువగా ఏడ్చేవారు, ఏ విషయాన్ని అయినా సూక్ష్మముగా ఆలోచించేవారు. వారు మాతో మాలో ఒకరిగా జీవనం గడిపేవారు. నిరాడంబరమైన జీవితంను జీవించిరి.

హ్రజత్ తలహా (ర) నవ్వుతూ, చిరునవ్వు చిందిస్తూ ఇంటికి వచ్చేవాడు, చాలా పనులు ఉండేవి, తీరికలేకుండా ఉండేవారు. అన్ని పనులు చేసేవారు. అయినా కూడ ఇంటికి వచ్చినప్పుడు సంతోషంగా చిరునవ్వు చిందిస్తూ వచ్చేవాడు, అంతేగాని కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి అయ్యేవిధముగా ఇంటికి వచ్చేవారు కాదు. ఇంట్లో నుండి బయటికి వెళ్ళేటప్పుడు సంతోషంతో వెళ్ళేవారు. కుటుంబ సభ్యులతో ఆనంధముగా గడిపేవారు. ఎల్లప్పుడు సంతోషంగా ఉండేవారు. ఇంట్లో ఒకరకముగా, బయట ఒకరముగా ఉండేవారు కాదు. మరల వారిట్లనిరి: ఏదైన అడిగినచో తగిన ఏర్పాట్లు చేసేవారు. అడిగినచో ఇచ్చేవారు, అడగనిచో అడిగే వరకు ఎదరుచూసేవారు కాదు. అనగా అడినప్పుడే ఇవ్వాలి అని చూసేవారు కాదు. అవసరాలను తెలుసుకునేవారు, ఆ అవసరాలను తీర్చుటకు ప్రయత్నించేవారు.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 15 డిసంబర్ 2017 (15 ఫతహ్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

అనగా ముహాజీర్, అన్సార్‌లలో ముందంజ వేయువారితో, మరియు వారిని అనుసరించుటలో ప్రథమ స్థానములో ఉన్నవారితో అల్లాహ్ సంతృప్తి చెందెను, వారు అల్లాహ్‌తో సంతృప్తి చెందిరి. వారి కొరకు అతడు పంట కాలువలు ప్రవహించు స్వర్గములను సిద్దపరచినాడు. వారు అందులో శాశ్వతముగా ఉందురు. ఇది వారియొక్క గొప్ప విజయం. (అత్తౌబహ్: 100)

ఈ సూక్తిలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల (సహాబాల) ప్రస్థావన గలదు. వీరు ముందంజ వేయువారు, ఆధ్యాత్మికతలో అందరికన్న గొప్ప స్థాయిలో కలిగిన వారు. తమ విశ్వాస ప్రామాణికములో, అల్లాహ్ తాలా ఆదేశానుసారం ఆచరించుటలో ఇతరులను వెనుకంజలో వేసినారరు. వీరు అందరికన్న ముందు విశ్వాసంను ప్రకటించిరి. తమ నడవడికను తరువాతి తరాల వారికి ఆదర్శముగా నిలిపిరి. తద్వారా ఇతురులు కూడ వారిని అనుసరించవచ్చును. కనుక ఇచట అల్లాహ్ తాలా అనుచర వర్గమును భావితరాల వారికి ఆదర్శముగా ప్రస్తావించెను. వారి విశ్వాస ప్రామాణికము, వారి కర్మలతో అల్లాహ్ రాజీ పడినట్లు, అల్లాహ్ తాలా ప్రీతినే వారు తమ జీవిత లక్ష్యముగా చేసుకున్నట్లు వారిని గూర్చి అల్లాహ్‌తాలాయే ప్రకటించెను. మొత్తానికి వారు అల్లాహ్ తాలా కృతజ్ఞతగల దాసులలో చేరుకొనిరి. అందుకే వారి నడవడికను అనుసరిస్తూ, విశ్వాసంలో, స్వచ్ఛతలో, విధేయతలో, సత్కార్యములలో ముందుండే వారు అల్లాహ్ అనుగ్రహములకు వారసులగుదురని అల్లాహ్ తాలా ప్రకటించెను.

అల్లాహ్ తాలా అనుచర వర్గము విశిష్టతలను తెల్పుచూ, వారిని అనుసరించువారు కూడ మార్గదర్శనము పొందెదరని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిపెను. ఒక హదీస్‌లో ఇలా గలదు. హ్రజత్ ఉమర్ (ర) ఇలా ఉల్లేఖేంచిరి: ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశిస్తుండగా నేను విన్నాను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించిరి: " నేను నా అనుచరుల విభేదమును గూర్చి అల్లాహ్ తాలాను ప్రశ్నించగా, అల్లాహ్ తాలా నాకు "ఓ ముహమ్మద్! (సల్లల్లాహు అలైహి వసల్లం) నీ అనుచరులు నా దృష్టిలో ఆకాశంలో గల నక్షత్రములను పోలిఉన్నారు, కొందరు మరికొందరి కన్న అధిక ప్రకాశమును కల్గి ఉన్నారు. కాని అందరిలో ప్రకాశం గలదు. కావున నీ అనుచర వర్గీయులలో ఏ ఒక్కరిని ఎవరైన అనుసరించినను అతడు నా దృష్టిలో ఒక మార్గదర్శనయము పొందినవాడగును" అనే సువార్తను అందించెను. " ( అల్లాహ్‌తాలా దృష్టిలో అతడు కూడ మార్గదర్శనము పొందినవాడగును)

(మిర్కాతుల్ మఫాతిహ్ శరహ్ మిష్కాత్, సంపుటి 11, పుట 162-163, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాకిబ్ అస్సహాబ, హదీస్ 6018,

ప్రచురణ దారుల్ కుత్బుల్ ఇల్మియతి బేహ్రూత్ 2001)

హజ్రత్ ఉమర్ (ర) మరల ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు ఇలా తెల్పిరి: నా అనుచరులు నక్షత్రములను పోలి ఉండిరి. వారిలో ఏ ఒక్కరిని అనుసరించిన మీరు సన్మార్గంను పొందెదరు.

అందుకే అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఇంతటి అద్భుతమైన స్థానమును కల్పించెను. వారిలో ప్రతి ఒక్కరు మనకు మార్గదర్శులు. అనుచరవర్గీయుల గౌరవ, మర్యాదలు, వారితో అల్లాహ్ సంతృప్తి చెందడం, వారు అల్లాహ్ తో సంతృప్తి చెందు విషయమును వివరిస్తూ ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "అనుచర వర్గీయులు అల్లాహ్ తాలా మరియు ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం మార్గంలో చూపిన స్వచ్ఛత వలన వారికి రజియల్లాహ్ అనుహుం వ రజూ అనుహ్ అనగా అల్లాహ్ తాలా వారితో సంతృప్తి చెందెను, వారు అల్లాహ్‌తో సంతృప్తి చెందిరి. అనే బిరుధు లభించినది. అనుచర వర్గీయులకు దక్కిన గౌరవంలో ఇది అత్యంత అరుదైన గౌరవం. ఈ గౌరవ విశిష్టత, అద్భుతమును పదాలలో వర్ణించెము." ( ఎంతటి విశిష్టత, ఎన్ని అద్భుతాలు? వాటిని వర్ణించు స్థాయి పదాలకు లేదు.) మరల ఇట్లనిరి: " మానవుడు అల్లాహ్ తాలాతో సంతృప్తి చెందడం సాధరణ విషయం కాదు. అది గట్టి నమ్మకం, ఆధ్యాత్మికత, దైవ ప్రసన్నతల ఉన్నత స్థాయి. ఆ స్థాయికి చేరుకున్న మానవునికి తన దైవం పట్ల ఎలాంటి పిర్యాదులు, అర్జీలు ఉండవు. కాని అల్లాహ్ తాలా తన దాసునితో సంతృప్తి చెందడం అనేది, దాసుని సంపూర్ణ విశ్వసనీయత, స్వచ్ఛత, గొప్ప పవిత్రత, పరిశుభ్రత, పరిపూర్ణ విధేయతలపై ఆధారపడి ఉన్నది. " మరల ఇట్లనిరి: " దీని ద్వారా అనుచర వర్గీయులు విజ్ఞానము, ఆరాధనలోని సమస్త దశలను చేధించినట్లు తెలియుచున్నది. "

మరల ఈ విషయంను వివరిస్తూ వారు (అ) ఇట్లనిరి: " దేవుడు మీతో సంతృప్తి చెందు విధముగా మీరు మీ హృదయాలను పరిశుభ్రపర్చుకొనుము." మరల హితబోధచేస్తూ ఇట్లనిరి: " మీరు అతనితో సంతృప్తి చెందుము. (అనగా అల్లాహ్ తాలాతో ఏ రోజు ఎలాంటి పర్యాధులు ఉండకూడదు. అల్లాహ్ తాలాను సంతృప్తి పరుచుట కొరకు మీ సత్యతను, స్వచ్ఛతను, విధేయతను పరిపూర్ణ స్థాయికి చేర్చుకొనుము. తమ పవిత్రతను, పరిశుద్ధతను, వినమ్రతను అత్యున్నత స్థాయికి చేర్చుకొనుము. ఫలితముగా మీరు అతనితో, అతడు (దైవం) మీతో సంతృప్తి చెందినవారగుదురు. ఈ విశిష్టతలు ఉన్నప్పుడే దేవుడు మీతో సంతృప్తి చెందును.) " మీరు అతనితో సంతృప్తి చెందుము. అప్పుడు అతడు మీ శరీరంలో, మీ సంభాషణలలో....... శుభములను చేకూర్చును."

(మల్ఫూజాత్ సంపుటి8, పుట 139-140, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఈ స్థాయికి చేరుకున్న తరువాతయే శుభములు చేకూరుతాయి. ఒకవేళ మనము అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందదలచినచో, సహబాలు మనకు అదర్శవంతులు. వారిలో ఏవైన విభేదాలు కనిపించినను, అల్లాహ్ తాలా వారిని మార్గదర్శులను చేసినందున, వారికి వెలుగునిచ్చే నక్షత్రాలని పేరు పెట్టినందున, వారు మనకు వెలుగునిచ్చేవారే అగుదురు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భములో సహబాల కీర్తి, ప్రతిష్టలను గూర్చి తెల్పుచు ఇలా ప్రవచించారు: నా అనుచరుల (సహబాల) విషయంలో దైవభీతిని దృష్టి యందుంచుకొని వ్యవహరించుము. వారిని తిట్టడం గాని, దూషించడం గాని చేయకూడదు. వారిని అభిమానించు వారు, నాపై గల అభిమానంతోనే అభిమానించెదరు. వారిని ద్వేషించువారు, వాస్తవానికి నా పట్ల గల విముఖత వలనే వారిని కూడ ద్వేషించెదరు. వారిని బాధించు వారు, వాస్తవానికి నన్ను బాధించిన వారగుదురు. నాకు బాధను కల్గించు వారు, వాస్తవానికి దేవున్ని బాధించిన వారగుదురు. అల్లాహ్‌ను బాధించు వారు, అతనికి కోపాన్ని కల్గించువారు అల్లాహ్ చేతిలో చిక్కిపోవుదురు. "

(సునన్ తిర్మిజి, అబ్‌వాబుల్ మనాకిబ్, బాబ్ ఫిమన్ సబ్బ అస్‌హాబున్నబి, (స) హదీస్ 3862)

మరొక చోట వారు ఇలా తెల్పిరి: "నా సహబాలను గూర్చి చెడుగా మాట్లాడకుము." మన ముస్లిం వర్గీయులలో ఉన్నటువంటి షియా వర్గీయులు పరస్పరం దూషించుకున్నప్పుడు వారు సహబాలపై కూడ ఆరోపణలు చేయుదురు. మరల ఇట్లనిరి: " వారిని గూర్చి చెడుగా మాట్లాడకుము, వారి ఏ నడవడికను కూడ పరిశీలన దృష్టితో చూడకుము. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో ఆ దేవుని ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను!. ఒకవేళ మీరు ఒహద్ పర్వతమునకు సమానమైన వెండి, బంగారమును దాన ధర్మాలు చేసినను, నా అనుచరులు తులం లేదా అందులో సగం వంతు దాన ధర్మాలు చేసినందుకు లభించిన పుణ్యమునకు సమపాటిగా కూడ మీకు పుణ్యం లభించదు."

(సహి బుఖారి, కితాబ్ ఫజాయిల్ అస్సహాబ్ అన్నబియ్యి (స) బాబ్ ఖౌలున్నబియ్యి (స) ...హదీసం 3673).

కావున ఈ సహబాలు ఎంతో పేరు ప్రఖ్యాతలు గలవారు, అందుకే వీరు మనకు ఆదర్శమూర్తులు. ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహములను మనము పొందదలచినచో మనము వారిని తప్పకుండా అనుసరించవలెను. ఇతరులకు వ్యతిరేకముగా మాట్లాడడం, ఇతరులను గూర్చి చెడుగా ఆలోచించడం, ఒకరి స్థాయిని మనము నిర్ధారించుకున్న ప్రామాణికములో పరిశీలించి చూడడం వంటివి వాస్తవానికి కూడ చాలా తప్పుడు పద్ధతి.

సహబాల స్థాయి, స్థితులను గూర్చి మనకు విశదీకరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పిరి: " మన పరిపూర్ణమైన మార్గదర్శకుని అనుచరులు తమ దేవుని కోసం, తమ ప్రవక్త కోసం ఎలాంటి త్యాగాలు చేశారని సమపానముగా చూసినచో తమ సర్వస్వమును వదులుకున్నారు, బహిష్కరించబడ్డారు, దౌర్జన్యమును సహించారు, రకరకాల కష్టాలను, బాధలను అనుభవించారు, ప్రాణాలను త్యాగం చేశారు, అయినా కూడ స్వచ్ఛతతో, వినమ్రతతో ముందడుగే వేశారు. వారు సర్వస్వమును కోల్పోవుటకు సిద్దపడుటకు ప్రోత్సహించిన ఆ అంశం ఏమిటి?. అది కేవలం స్వచ్ఛమైన దైవ ప్రేమ, దాని వెలుగు వారి హృదయంలో స్థిరపడింది. అందుకే ఒకవేళ ఏ ప్రవక్త సమాజంతో పోటిపడి చూసిన కూడ మన ప్రవక్త (స) బోధనలు మనస్సును పవిత్రం చేసి, వారి అనుసచరులను ప్రాపంచిక ఆలోచనల నుండి దూరం చేసినవి. సత్యం కోసం ఎంతో ధైర్యంగా వారు తమ రక్తమును ధారపోయడం వంటి వాటికి ఉదాహరణలు మరేక్కడ ప్రపంచములో లభించవు." మరల ఇట్లనిరి: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల స్థాయి ఇది. వారి మధ్యగల పరస్పర ప్రేమాభిమానాలను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ కేవలం రెండు పదాలలోనే ఇలా తెల్పినది. **ఫఅల్లఫ బైయిన ఖులూబిహిం, లౌ అన్‌ఫఖ్‌త మాఫిల్ అర్జి జమీఅన్ మా అల్లఫ్‌త బైయిన ఖులూబిహిం.** (అన్‌ఫాల్ :64). అనగా బంగారపు పర్వతమును కానుకగా ఇచ్చినా కూడ వారిలో ఆ అభిమానం కల్గి ఉండేది కాదు. " మరల ఇట్లనిరి: "నేడు సహబాల స్థాయిని పొందు మరొక వర్గం ఏదైన ఉన్నచో అది కేవలం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాజం. పవిత్ర ఖుర్‌ఆన్ మొత్తం సహబాల పవిత్రతను గూర్చియే పొగిడింది." మరల ఇట్లనిరి: "నిజముగా వారు ఆ స్థాయిని పొందినవారేనా? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు సహబాల అడుగుజాడలో నడుచువారని స్వయముగా అల్లాహ్ తాలాయే తెల్పినాడు. వారు తమ ధనమును, తమ ఆస్తిని దేవుని మార్గంలో దాసోహపర్చిరి. సమస్తంను త్యజించిరి. హజ్రత్ అబూబకర్ సిద్ధిఖ్ (ర) గారిని గూర్చి అనేక సార్లు విని ఉండవచ్చును. ఒక సమయమున దైవ మార్గములో ఖర్చు చేయాలని ఆదేశించినప్పుడు, వారు తమ ఇంటి సామాగ్రినంతయు తీసుకవచ్చిరి. ఇంట్లో ఏమైన సామాగ్రి ఉన్నదా? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగి తెలుసుకోగా, అల్లాహ్ మరియు

అతని ప్రవక్త నామమును ఇంట్లో విడిచి వచ్చానని సమాధానం ఇచ్చిరి. ” మరల ఇట్లనిరి. “ మక్కా పెద్దలలో ఒకరుగా ఉండే వారు, దుప్పటి కప్పుకునే స్థాయికి చేరెను.” (అనగా సిరిసంపదలతో తూలలాడినటు వంటి వ్యక్తి, ముసల్మానుడైన తరువాత కేవలం దుప్పటి స్థాయికి చేరుకునెను) “ పేదరికంను అనుభవించ సాగిరి. ఒక రకముగా వారు దేవుని మార్గములో అమరులైనారు, వారి కోసం ఖడ్గాల క్రింద స్వర్గం ఉన్నదని లిఖించబడింది. కాని మన కోసం అంతటి కఠినమైన పరిస్థితులు లేవు. ఎందుకనగా మన కోసం “యజ ఉల్ హర్బ్” అనగా మహ్దీ కాలంలో యద్దాలు చేయబడవు”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 42-43, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

అనుచరుల జీవన శైలిని గూర్చి తెల్పుచూ మరల వారిట్లనిరి: “దైవ ప్రీతిని పొందిన ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు సుఖమును, రుచికరమైన వంటలను ఆశించేవారై అవిశ్వాసులపై విజయము పొందినారా?. (అనగా కేవలం వారు సుఖమును కోరుకోవడం వలనే వారు విజయమును సాధించినారా?.) కానే కాదు, అనుచరులు రాత్రివేళలో ప్రార్థనలు సల్పేవారు, పగలు ఉపవాసములుండేవారు, వారి రాత్రులు ఆలోచనలతో, చింతనలలో గడిచిపోయేవి. వారి జీవనశైలి ఏ విధముగా ఉండేదో తెలుసా?. వారి జీవనశైలిని గూర్చి తెల్పుచూ పవిత్ర ఖుర్ఆన్ ఈ విధమైన ఒక ప్రతిమను నిచ్చినది.

**వమిన్ రిబాతిల్ ఖైలి తుర్‌హిబూన బిహి అదువల్లాహి వ అదువ్వకుం** (అన్ఫాల్: 61) **యా అయ్యు అల్లజీన ఆమను ఉస్‌బిరు వాసాబితు వ రాబితూ** (ఆలే ఇమ్రాన్: 201). సరి హద్దులలో మీ గుర్రములను కట్టి వేయుము. ఫలితముగా అల్లాహ్ శత్రువులు, మీ శత్రువులు మీరు తలపెట్టు కార్యముతో భయభ్రాంతులకు గురి అయ్యేదరు. ఓ విశ్వాసులారా! సహనం పాటించుము, ఓర్పుతో సరిహద్దుల వద్ద కాపల కాయుము.” ( సహనంను పాటించుము, సహనంను చూపుము, సహనం వహించుము) రిబాత్ యొక్క అర్థమేమిటి?. మరల వారిట్లనిరి: “శత్రువుల సరిహద్దుల వద్ద కట్టివేయబడిన గుర్రములను రిబాత్ అందురు. శత్రువులను ఎదుర్కొనుటకు అన్ని విధాలుగా సిద్ధముగా ఉండమని అల్లాహ్ తాలా సహబాలకు సూచించడం జరిగింది. అంతేగాకా ఈ రిబాత్ పదంతో అన్ని రకాలుగా, పూర్తి స్థాయిలో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని కూడ శ్రద్ధను కల్పించడం జరిగింది. వారికి రెండు రకాల ముఖ్యమైన కార్యములను అప్పగించడం జరిగింది. ఒకటి బాహ్యముగా ముందున్న శత్రువులను ఎదుర్కొవడం, రెండవది అంతరాత్మలో దాగి ఉన్న శత్రువును ఎదుర్కొవడం. ” (అంతరాత్మతో పోరాడుటకు కూడ రిబాత్ అనే పదమునే వాడుతారు. ఎల్లప్పుడు పూర్తి స్థాయి ఏర్పాట్లతో ఉండవలెను.) మరల ఇట్లనిరి: “ నిఘంటువులో రిబాత్ అనే పదాన్ని అంతరాత్మ మరియు మానవ హృదయానికి కూడ ఉచ్చరిస్తారు. ఆశ్చర్యకమైన అంశం ఏమిటనగా, శిక్షణ, నైపుణ్యం గల గుర్రములు కూడ ఆ కార్యములనే చక్కబెట్టును.” మరల వారిట్లనిరి: “ నేటి కాలంలో గుర్రములకు ఇచ్చే శిక్షణను కూడ వీటిని ఆధారము చేసుకునే ఇస్తున్నారు. పాఠశాలలో పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లుగానే వాటికి కూడ ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఒకవేళ వాటికి శిక్షణ ఇవ్వకుండా వదిలి వేసినచో అవి పనికిమాలినవిగా తయారు అవుతాయి, ఫలితముగా ప్రయోజనం చేకూర్చుటకు బదులుగా అవి భయకంపితులను చేస్తూ, నష్టాన్ని కల్గించును. ”

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 54-55, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్ ).

కావున ఆ విధముగానే తమ అంతరాత్మను కూడ సంస్కరించుకోవాలి. దానిని కూడ హద్దులో పెట్టుకోవాలి. దానికి కూడ శిక్షణ ఇవ్వాలి. అందుకే మానవుడు, ఒక స్వచ్ఛమైన విశ్వాసి తమ ఆచరణల ద్వారా, విజ్ఞానం ద్వారా అభివృద్ధి చెందుటకు ప్రయత్నించినప్పుడు మరియు తన ఆత్మను తన ఆధీనంలో పెట్టుకున్నప్పుడు మాత్రమే రిబాత్ జరుగుతుంది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిశుద్ధాత్మ వలన సహబాలలో నెలకొన్న ఆదర్శవంతమైన ఆంశములలో కొన్ని అంశాలను గూర్చి నేను మీ ముందు ప్రస్తావించెదను: హజ్రత్ అబూబకర్ (ర) గారి ఆదర్శవంతమైన జీవన శైలికి చెందిన ఒక ఉదాహరణను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ఉపదేశములో చదివినాము. ధార్మిక అవసరము నిమిత్తం వారు తమ ఇంట్లోగల సామాగ్రినంతయు తీసుకవచ్చిరి. వారి నిరాడంబరత, వారికి అల్లాహ్ తాలా పట్ల గల భక్తి భావములను గూర్చిన మరోక అంశంను గూర్చి వినుము.

ఒక విషయంలో హజ్రత్ అబూబకర్ (ర) గారు హజ్రత్ ఉమర్ (ర) గారితో విభేదించిరి. ఆ విభేదము అసహనంను కల్గించు నంత వరకు చేరుకున్నది. వారు గట్టిగా మాట్లాడుకోవడం జరిగింది కాబోలు. వారి వాదోపవాదాలు ముగించిన తరువాత హజ్రత్ అబూబకర్ (ర) హజ్రత్ ఉమర్ (ర) వద్దకు వెళ్ళి మన్నించమని కోరిరి. (వారు చేసిన వాధనలు బహుశా అరిచినట్లుగా ఉండవచ్చును, లేదా కఠినమైన పదజాలంను వాడవచ్చును.) కాని అందుకు హజ్రత్ ఉమర్ (ర) అంగీకరించలేదు. హజ్రత్ అబూబకర్ (ర) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి జరిగిన వృత్తాంతమంతయు వినిపించి క్షమించుటకు అంగీకరింప జేయుమని కోరిరి. అల్లాహ్ తాలా క్షమించుగాకా! అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానం ఇచ్చిరి. కొంత సమయం తరువాత హజ్రత్ ఉమర్ (ర) కూడ పొరపాటు చేశానని గ్రహించాడు. తప్పు చేశాననే భావన కల్గింది. అందుకే ఖిడియమొంద సాగెను. వెంటనే వారు కూడ హజ్రత్ అబూబకర్ (ర) గారిని క్షమాపణలు కోరుటకు వారి ఇంటికి వెళ్ళిరి, కాని అక్కడ హజ్రత్ అబూబకర్ (ర) లేకుండిరి. అందుకని హజ్రత్ ఉమర్ (ర) కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనిరి. వారిని చూడగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విముఖతను చూపిరి. పైగా వారు ఆవేశం చెందడం వలన ఎర్రగా మారిరి. హజ్రత్ ఉమర్ పట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చాలా కోపం ఉన్నదని గ్రహించిన హజ్రత్ అబూబకర్ వెంటనే మోకాళిపై కూర్చోని పొరపాటు నాదే కావున ఉమర్‌ను క్షమించుమని ఆర్జించిరి. ”

(సహి బుఖారి, కితాబుల్ ఫజాయిల్, అస్సహాబు అన్నబియ్యు (స), బాబ్ ఖౌలు అన్నబియ్యు (స).. హదీస్ 3661)

ఇది వారి నిరాడంబరత, వారికి దైవం పట్ల ఉన్న భక్తి, ఒక ప్రక్క హజ్రత్ ఉమర్ (ర) తమ పొరపాటును తెలుసుకొని క్షమాపణలు కోరుచుండిరి. ఇరువైపుల వారు తమ తప్పును తెలుసుకొనిరి. ఇంతటి పవిత్రమైన సమాజాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు స్థాపించిరి. ఆ సమాజంలో ఉన్నవారు అల్లాహ్ తాలా అనుగ్రహమునకు అర్హులైరి.

హజ్రత్ ఉమర్ (ర) నిరాడంబరతను తెల్పు మరొక సంఘటన

ప్రొ।। ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

కూడ గలదు. ఒక వ్యక్తి హజ్రత్ ఉమర్ (ర)తో మీరు హజ్రత్ అబూబకర్ కన్న గొప్పవారని సంభోదించిరి. అందుకు హజ్రత్ ఉమర్ (ర) రోదించసాగిరి. ఆపై ఇలా తెల్పిరి: దేవుని సాక్షిగా తెల్పుచున్నాను, హజ్రత్ అబూబకర్ యొక్క ఒక రాత్రి, ఒక పగలు ఉమర్ మరియు ఉమర్ సంతానం యొక్క జీవితమొత్తము కన్న ఎంతో ఉత్తమమైనది. నేను మీకు ఆ రాత్రింభవళ్ళను గూర్చి తెలియజకూడదా?, అందుకు తెలియజేయుమని అడుగే వారిలో ఒకరు విన్నవించుకొనిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హిజ్రత్ (వలస) చేసిన రాత్రి హజ్రత్ అబూబకర్ హుజూర్ (స) వారికి సహకరించిరి. , కావున ఆ రాత్రిని వారి ఘనత గల రాత్రిగా చెప్పుకోవచ్చును. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు పరమపదించిన తరువాత అరబ్ వాసులు నమాజ్‌లు సల్పడంను, జకాత్‌ను చెల్లించడంను వదిలి వేసిరి. ఆ సమయంలో వారు నా సలహాను లెక్క చేయకుండా జిహాద్ చేసిరి, అల్లాహ్ తాలా ఆ జిహాద్‌లో వారికి విజయమును చేకూర్చి వారి నిర్ణయం సరైనదని నిరూపించెను."

( కన్‌జుల్ ఆమాల్, కితాబుల్ ఫజాయిల్ అస్సహాబు (ర) ఫజల్ అస్సిద్దీఖ్ సంపుటి 12, పుట 493-494, హదీస్ 35615)

మరల ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరొక సహాబి (అనుచరుడు) హజ్రత్ ఉస్మాన్ (ర) కూడ ఎంతో ప్రత్యేకతను కల్గి ఉండిరి. వారు హుజూర్ (స) గారి మూడవ ఖలీఫా కూడ బాధ్యతలు చేపట్టిరి. వారి దయాగుణంతో పాటు అనేక ప్రత్యేకతలు వారి జీవితంలో మనకు స్పష్టముగా కనిపించును. హజ్రత్ ఆయిషా (ర) ఇట్లనిరి: హజ్రత్ ఉస్మాన్ (ర) అందరి కన్న అధికముగా దయాగుణమును, దైవ నిష్టాపరత కల్గినవారు. ధర్మస్థాపనకై ఎన్నో త్యాగాలు చేసేవారు.

(అల్ అసాబ ఫి తమీజి స్సహాబతు సంపుటి 4, పుట 378, ఉస్మాన్ బిన్ అఫాన్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2004)

మస్జిద్ నబ్వీని విస్తృతపరుస్తున్నప్పుడు చుట్టు ప్రక్కల ఉన్న గృహాలన్నింటిని మస్జిద్‌లో కలిపివేయుమని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి, అనగా ఆ గృహాలన్నింటిని ప్రజల నుండి కొనుగోలు చేసి మస్జిద్‌లో కలుపుచుంటిరి. ఆ సమయంలో హజ్రత్ ఉస్మాన్ (ర) ముందుకు రావడం జరిగింది. అనగా వారు (ర) ఆయా గృహాల స్థలమును వారి యజమానుల నుండి కొనుగోలు చేసి ముందు మస్జిద్ కోసం ఇచ్చిరి. అదే విధముగా ఒకసారి ముసల్మానులకు మంచినీటి ఎద్దటి ఎదురైనప్పుడు ఒక యూదుని వద్ద గల మంచి నీటి బావిని అక్కడి నుండి నీరు తీసుక రావడంలో ముసల్మానులకు ఇబ్బందులు ఎదురవడంను చూసి అతనికి కావలసినంత ధనము నిచ్చి కొనుగోలు చేసిరి. ఆ విధముగా వారు (ర) ముసల్మానుల కొరకు మంచినీటి ఏర్పాట్లు చేసిరి.

(సునన్ అన్నిసాయి, కితాబుల్ అహ్బాస్, బాబ్ వఖ్ఫ్‌ల్ మసాజిద్, హదీస్ 3637,3638) ఇది వారిలో గల మానవ జాతి పట్ల గల దయాగుణం.

మరల హజ్రత్ అలి (ర) గారి గూర్చి ఈ విధముగా గలదు: హజ్రత్ అలి (ర) విశిష్టతలను తెల్పుము అని ఒక వ్యక్తిని అమీరే ముఆవియా అడుగగా, ఆ వ్యక్తి నేను తెల్పు విషయాలను మీరు అంగీకరించుదురా? అని ప్రశ్నించిరి. అందుకు అమీరే ముఆవియా నేను ఆలకించెదనని సమాధానం ఇచ్చిరి. వారి ఇరువురి మధ్య విభేదాలు ఉన్నాయనే విషయం మన అందరికి తెలిసినదే. అప్పుడు ఆ వ్యక్తి హజ్రత్ అలి (ర) విశిష్టతలను వర్ణించుచూ, వారు ఎంతో సహనశీలురు. నిశ్చలత్వం గల వారు, న్యాయబద్ధమైన విషయాలను సంభాషించేవారు. న్యాయమైన తీర్పును ఇచ్చేవారు. వారి నుండి విజ్ఞాన చెలిమలు వెలువడుతుండేవి. వారి ప్రావీణ్యత నలువైపుల నుండి బహిర్గతమయ్యేది. ప్రపంచము మరియు దాని అందచందాలను మృగలక్షణంగా భావించేవారు. రాత్రివేళతో అమితమైన అభిమానంను కల్గి ఉండేవారు. అనగా వృదాగా ప్రపంచ కార్యకలాపాలలో మునిగిపోయే బదులు, రాత్రివేళలో అధికముగా ఆరాధనలు చేయుటకు ఇష్టపడేవారు. వారు ఎక్కువగా ఏడ్చేవారు, ఏ విషయాన్ని అయినా సూక్ష్మముగా ఆలోచించేవారు. వారు మాతో మాలో ఒకరిగా జీవనం గడిపేవారు. నిరాడంబరమైన జీవితంను జీవించిరి. దేవునిపై ప్రమాణం! మేము అమితముగా దేవున్ని ప్రేమించినను అతనిని ప్రభావశీలత వలన కంపితుల మవుచున్నాము. నిన్నటి విషయమును చర్చించేవారు కాదు. వారు ధార్మిక వ్యక్తులను గౌరవించేవారు. నిస్సహాయులకు తమ ఆస్థానంలో ఆశ్రయం ఇచ్చేవారు. బలవంతుడికి అతని అసత్య వాదనలలో ప్రయోజనం పొందకుండా చూసేవారు. అనగా ఒకవేళ ఏ వ్యక్తి అయినా అసత్య కథనాలను ఎంచుకొన్నచో, అతనిలో అత్యాశ ఉన్నచో, ఆ అత్యాశ ద్వారా ప్రయోజనం పొందదలచినచో వారికి అట్టి అవకాశంను కల్పించేవారు కాదు. వారిని అక్కడినే పట్టుకునే వారు. బలహీనులు వారి న్యాయబద్ధత పట్ల నిరాశ చెందేవారు కాదు. ఇవి హజ్రత్ అలి (ర) విశిష్ట లక్షణాలు. ఇవన్ని యు విన్న తరువాత అమీరే ముఆవియా గారు నీవు చెప్పినవన్ని సత్యాలే అని అంగీకరించిరి. ఆపై ఏడ్వసాగిరి.

(అల్ ఇస్తియఅబు ఫి మఅరుఫతిల్ అస్‌హాబ్ సంపుటి 3, పుట 208-209)

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరొక సహాబి హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి సంఘటన కూడ మన ముందు గలదు. ఆర్థిక సహాయం చేయుటలో వీరు కూడ చాలా ముందుండే వారు. వీరు చాలా గొప్ప ధనిక వ్యాపారి. లెక్కకట్టలేనంత ధనము ఉండేది. ఒకసారి ఒక వ్యక్తి ఖానకాబా చుట్టు ప్రదర్శనలు చేస్తుండగా " ఓ అల్లాహ్ ! నా మనస్సులో గల లోభితనంను నా నుండి దూరం చేయుము" అని దుఆ చేస్తున్న వినికిడి వినిపించింది. అలా దుఆ చేయువారు ఎవరిని చూడగా వారు అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (ర) గారని తెలిసింది.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

(అల్ ఇస్తియఅబు ఫి మఅరుఫతిల్ అస్హాబ్ సంపుటి 2, పుట 388-389)

ఒకసారి వారి వ్యాపార సమూహము మదీనకు చేరుకుంది. ఆ సముహాములో 700ల ఒంటెలపై గోదమ పిండి బస్తాలతో పాటు ఇతర సామాగ్రితో కూడిన బస్తాలు కూడ గలవు. వారి వ్యాపార సముహామును గూర్చి మదీన మొత్తం చర్చించుకోసాగింది. ఈ విషయం హజ్రత్ ఆయిషా (ర) వరకు కూడ చేరింది. అందుకు హజ్రత్ ఆయిషా (ర) గారు " వారు స్వర్గనికి అర్హుత కల్గినవారని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపగా విన్నాను " అని తెలిపిరి. ఈ విషయం అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్‌కు చేరగా, వారు వెంటనే హజ్రత్ ఆయిషా (ర) వద్దకు చేరుకొని నా వద్ద ఉన్న ఈ 700ల ఒంటెలపై గల సమాగ్రి అంతయు మరియు ఆ 700ల ఒంటెలను నేను మిమ్ములను సాక్షిగా నిలబెట్టుచూ దేవుని మార్గంలో అంకింతం చేస్తున్నాని విన్నవించుకొనిరి.

(అసదుల్ ఘాబాసంపుటి 3, పుట378, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ ప్రచురణ దారుల్ ఫికర్ బెహరూత్ 2003)

మరల హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారి స్థాయిని ఈ ఘటణ ద్వారా కూడ తెలుసుకోవచ్చును. ఒకసారి హజ్రత్ ఖాలిద్ (ర) గారు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (ర) గారితో వాదోపవాదనలు చేసిరి. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "ఓ ఖాలిద్ ! మీరు నా అనుచరులను ఏమి అనకండి. మీలో ఎవరైన ఓహద్ పర్వతమునకు సరితూగునంత బంగారమును దాన ధర్మాలు చేసిన అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ జిహాద్ కోసం ఒక ఉదయం ఒక సాయంత్రం చేసిన దాన ధర్మాలకు కూడ సరితూగదు." అని జవాబు ఇచ్చిరి.

(కన్జుల్ ఆమాల్, సంపుటి 13, పుట 222-223. హదీస్ 36674)

అదే విధముగా సాద్ బిన్ వకాస్ అనే మరొక అనుచరుడు గలడు. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారి విశ్వాసంను గూర్చి ఈ విధముగా చెప్పుకోవడం జరుగుతుంది. వారే స్వయముగా ఇలా తెల్పిరి: "నేను ఇస్లాంను స్వీకరించినప్పుడు నీవు నూతన ధర్మాన్ని ఎందుకు స్వీకరించావు?, నీవు ఆ ధర్మమును వీడనంత వరకు నేను అన్నపానియాలను ఏమాత్రం ముట్టుకోను, నిరాహార దీక్ష చేస్తూ చివరికి చనిపోవుదనని నా తల్లి పట్టుబట్టినది. ఫలితము ఏవిధముగా ఉండును, చూడు తన తల్లి ప్రాణం తీశాడని ప్రజలు నన్ను దూషించెదరు, తల్లిని హతమార్చిన కుమారుడని ప్రజలు నన్ను హేళన చేయుదురని నేను భీతి చెందితిని. అందుకు నేను నా తల్లితో అమ్మా! నీవు అలా చేయకు, ఎందుకనగా నేను నా ధర్మమును వదిలిపెట్టలేనని నా తల్లికి నచ్చజెప్పాను. అయినా కూడ నా తల్లి నా మాటలను వినలేదు. అలా మూడు రాత్రులు, మూడు పగలులు ఏలాంటి అన్నపానియాలను తీసుకోలేదు. ఆకలి వలన నీరాసించి పోయినది. అప్పుడు నేను నా తల్లి వద్దకు వెళ్ళి దేవుని ప్రమాణపూర్తిగా చెప్పుచున్నాను. ఒకవేళకు నీకు వెయ్యి ప్రాణాలు ఉన్నను, అవి ఒక్కొక్కటిగా పోవుచున్నను నేను నా ధర్మమును మాత్రం వీడలేను అని సమాధానం ఇచ్చితిని. అప్పుడు అతని కుమారుని పట్టుదలను చూసిన తరువాత ఆమే అన్నపానియాలు తీసుకోవడం ప్రారంభించింది.

(అసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 234, సఅద్ బిన్ మాలిక్ అల్ ఖురైషి (ర) ప్రచురణ దారుల్ ఫికర్ బెహరూత్ 2003)


తల్లి దండ్రుల మాటను వినుము, వారికి సేవ చేయుము, కాని ధార్మిక విషయంలో, దేవుని విషయంలో మాత్రం ఏది ఏమనప్పటికి అల్లాహ్ ఆజ్ఞనే పాటించాలని అల్లాహ్ తాలా ఆదేశించాడు. వీరికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సేవ చేసుకొను భాగ్యము మరియు వారికి బటుడిగా ఉండు భాగ్యము రెండు లభించినవి. హజ్రత్ ఆయిషా (ర) ఇలా తెల్పిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన తొలిరోజులలో అక్కడి పరిస్థితులు సరిగా లేనందున హుజూర్ (స) గారు నిద్ర పోయేవారు కాదు. ఇలా ఎన్నో రాత్రులు గడిచాయని హుజూర్ గారే తెలిపిరి. ఎవరైన కాపాల ఉన్నచో ఎంత భాగుండునో, నేను కొంత సేపు నిద్రకు ఉపక్రమించెదను, పరిస్థితులు కూడ అదుపులో ఉండునని ఒక రాత్రి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆలోచించుకోసాగిరి, మరల వారిట్లనిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆలోచిస్తుండగానే అనుకోకుండా ఒక్కసారిగా ఆయుధాల అలకిడి వినిపించింది. ఎవరక్కడ? అని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గద్దించగా, నేను సఅద్‌ను అని సమాధానం వచ్చెను. ఇక్కడికెందుకు వచ్చావని మరల హుజూర్ ప్రశ్నించగా, మీరు రక్షణ విషయంలో నాకు ఆందోళన కల్గింది. అందుకే నేను మీకు రక్షణ కల్పించుటకు మీ ఇంటి ముందు కాపాల కాస్తున్నానని మరల సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రాత్రి ప్రశాంతముగా నిద్రించిరి. తదుపరి సఅద్ కోసం దుఆ చేసిరి.

(ముస్లిం కితాబుల్ ఫజాయిల్ అస్సహాబా, బాబ్ ఫి పజల్ అస్సహాబి, సఅద్ బిన్ అబి వఖాస్ , హదీస్ 6231)

మరొక అనుచరుడు జుబేయిర్ బినుల్ అవామ్ గారు గలరు. వారిలో దైవ భీతి చాలా అధికముగా గలదు. అనగా అల్లాహ్‌తో చాలా భయపడేవారు. అల్లాహ్ తాలా కోపమునకు గురి అయ్యు పట్టుబడే ఏ విషయమును మాట్లాడకూడదని తగు జాగ్రతలు తీసుకునేవారు. ఒకసారి వారి కుమారుడు మీరు ఇతర అనుచరుల వలే (అహాదీస్‌లను) ప్రవచనాలను అధికముగా ఎందుకు వినిపించడం లేదని ప్రశ్నించగా, నేను ఇస్లాంను స్వీకరించిన కాలం నుండి నేను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వీడి ఉండలేదు. ఎల్లప్పుడు వారిని అనుసరించేవాడిని. (అనగా ఎల్లప్పుడు వెంట ఉండేవాడిని, చాలా విషయాలు విన్నాను. నా వద్ద చాలా సమాచారం గలదు, చాలా ఉల్లేఖనములు గలవు.) కాని నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశము "ఎవరైన నా వైపు ఏదేని తప్పుడు విషయమును సూచించినచో వారు నరకంలో నివాసం ఏర్పర్చుకున్న వారగుదురు" తో భీతి చెందుచున్నాను. అందుకే ఏదైన విషయమును తెల్పుటకు ముందు ఒకవేళ అందులో ఏదైన కల్పితం జరిగినచో నేను నరకవాసి నవుతాను అనే భయం పట్టుకొందని సమాధానం ఇచ్చెను.

(సహీ బుఖారి, కితాబుల్ ఇల్మ్, బాబ్ ఇస్మ్ మిన్ కజబ అల నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్ 107)

ధైర్య, సహాసలలో కూడ వీరు వీరులు, వీరి వీరత్వం ఎంతటిదనగా, ఇస్కింద్రియాను ముట్టడి చేసి చాలా రోజులు గడిచినా కూడ ఎలాంటి ఫలితము వెలువడనప్పుడు నిచ్చెనల సహాయముతో కోటలోకి ప్రవేశించుటకు





ప్రయత్నించిరి. కాని కోటలోపల మహమ్మారి వ్యాపించింది, లోనికి ప్రవేశించినచో నష్టము వాటిల్లినని తోటి వారు హెచ్చరించిరి. అయినా కూడ ఏం పర్వాలేదు, మేము కూడ ఆ మహమ్మారిని అంతం చేయుటకే ఉన్నామని సమాధానం ఇచ్చి కోటలోకి ప్రవేశించిరి. గొప్ప ధనికులు, వారికి వచ్చే ఆధాయములో అధిక భాగము దైవ మార్గములో ఖర్చు చేసేవారు.

(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 57-58)

అదే విధముగా మరొక అనుచరుడు గలడు. వారి పేరు తలహా బిన్ ఉబేదుల్లాహ్. వీరు కూడ ధనిక వర్గానికి చెందినవారు. అల్లాహ్ తాలా మార్గంలో అధికముగా ఖర్చు చేసేవారు. ఒకసారి వారి ఒక ఆస్థిని ఏడు లక్షల దిర్‌హమ్‌నకు హజ్రత్ ఉస్మాన్ (ర)నకు అమ్మకం చేసి ఆ ధనమును దైవ మార్గములో అప్పగించిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 117)

ఆతిథ్యం వీరి ప్రత్యేక లక్షణం. ఒకసారి ఒక జాతికి చెందిన ముగ్గురు నిరాశ్రయులు ఇస్లాంను స్వీకరించి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనిరి. వీరు సంరక్షణ బాధ్యతలు ఎవరు చేపట్టెదరని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ప్రశ్నించగా, హజ్రత్ తలహా (ర) ఎంతో సంతోషంతో వారి సంరక్షణ బాధ్యతలను చేపట్టెదనని ముందుకు వచ్చిరి. వారిని తమ ఇంటికి తీసుకవెళ్లిరి, వారికి అతిథి మర్యాధలు చేసిరి. చివరికి వారిని తమ గృహ సభ్యులను చేసిరి. కేవలం మరణం వారిని వారి నుండి దూరం చేసినది.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 446, హదీస్ 1401)

హజ్రత్ తలహా (ర) సోదరభావమును, బంధుత్వంను ఎంతో చక్కగా నిర్వర్తించేవారు.

హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ అన్సారికి తబూక్ యుద్ధంలో పాల్గొన నందున వారితో ఎవరు మాట్లాడ కూడదని వారికి శిక్ష విధించిడం జరిగింది. అలాంటప్పుడు అల్లాహ్ ఆజ్ఞను సారం ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని క్షమించిరి. హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలుసుకొనుటకు వస్తుండగా, అక్కడి సమావేశంలో కూర్చున్న హజ్రత్ తలహా (ర) పిచ్చివాని వాలె పరుగెడుచూ, వారిని స్వాగతిస్తూ, వారితో కరచాలం చేసి వారికి అభినందనలు తెలుపడం జరిగింది. హజ్రత్ తలహా (ర) చూపిన ఉత్సాహం, అభిమానం మరెవ్వరు చూపలేదని హజ్రత్ కఅబ్ (ర) పదే పదే తెలుపేవాడు.

(సహీ బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ హదీస్ కఅబ్ బిన్ మాలిక్ (ర) హదీస్ 4418)

భార్యల పట్ల భర్తలు ప్రవర్తించే విధానమును తెల్పుచూ వారి శ్రీమతి ఇలా తెల్పిరి: హజ్రత్ తలహా (ర) నవ్వుతూ, చిరునవ్వు చిందిస్తూ ఇంటికి వచ్చేవాడు, చాలా పనులు ఉండేవి, తీరికలేకుండా ఉండేవారు. అన్ని పనులు చేసేవారు. అయినా కూడ ఇంటికి వచ్చినప్పుడు సంతోషంగా చిరునవ్వు చిందిస్తూ వచ్చేవాడు, అంతేగాని కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి అయ్యేవిధముగా ఇంటికి వచ్చేవారు కాదు. ఇంట్లో నుండి బయటికి వెళ్ళేటప్పుడు సంతోషంతో వెళ్ళేవారు. కుటుంబ సభ్యులతో ఆనంధముగా గడిపేవారు. ఎల్లప్పుడు సంతోషంగా ఉండేవారు. ఇంట్లో ఒకరకముగా, బయట ఒకరముగా ఉండేవారు కాదు. మరల వారిట్లనిరి: ఏదైన అడిగినచో తగిన ఏర్పాట్లు చేసేవారు. అడిగినచో ఇచ్చేవారు, అడగనిచో అడిగే వరకు ఎదరుచూసేవారు కాదు. అనగా అడినప్పుడే ఇవ్వాలి అని చూసేవారు కాదు. అవసరాలను తెలుసుకునేవారు, ఆ అవసరాలను తీర్చుటకు ప్రయత్నించేవారు. వారికి నలుగురు భార్యలు. నలుగురు ఆనంధముగా జీవించేవారు. మరల ఇట్లనిరి: సహకరించినచో కృతజ్ఞతలు తెలుపేవారు, పొరపాటు జరిగినచో క్షమించేవారు.

ఇంట్లో సుఖ శాంతులు నెలకొనుటకు ఇవే చక్కటి నిర్దేశకాలు. ఇవే భార్య , భర్తల అనుబంధాన్ని పటిష్టం చేస్తాయి. ఇవి కూడ మనకు ఆదర్శవంతమైనవే.

(కన్‌జుల్ ఆమాల్ సంపుటి 12, పుట 198-199)

మరొక అనుచరుడు అబ్దుల్లా బిన్ మస్‌ఊద్ (ర) గారికి ఖిలాఫత్ పట్ల గల విధేయతను గూర్చి ఇలా పేర్కొనడం జరిగింది. వీరిని హజ్రత్ ఉమర్ (ర) కూఫ ప్రజలకు తరగతులు, శిక్షణను నేర్పించుటకు నియమించిరి. ఆపై కూఫా ప్రజలకు మదీనకు వీరు చాలా ఆవశ్యకులు, కాని మీ విద్యాబోధనల కోసం నేను వీరిని మీకోసం త్యాగం చేయుచున్నానని లేఖ వ్రాసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ , సంపుటి 3, పుట 135-136, అమ్మార్ బిన్ యాసిర్ (ర) ప్రచురణ దారుల్ అహయా తరాసుల్ అరబి బెహ్‌రూత్ 1996). ఇది వారి స్థాయి. హజ్రత్ ఉస్మాన్ (ర) గారు కూడ వారి స్థాయిని గౌరవించడమే గాకుండా కూఫాకు అమీర్‌గా నియమించిరి. ఆ తరువాత ఖాజిగా నియమించిరి. ఆ తరువాత బైతుల్ మాల్ (ఆర్థిక కార్యకలపాలు) వ్యవస్థను కూడ వారికే అప్పగించడం వలన అనేక సమస్యలు ఉద్భవించాయి. కూఫా వారు కూడ అల్లరి పనులు చేసేవారు. అందువలన కొన్ని కారణాల వలన హజ్రత్ ఉస్మాన్ (ర) వారిని అమారత్ నుండి తొలగించి, వారిని మదీనకు ఆహ్వానించిరి. అందుకు కుఫా వారు మీరు తిరిగి వెళ్ళకూడదు, ఇక్కడే ఉండండి, మీకు ఎలాంటి నష్టము వాటిల్లకుండా చూసే బాధ్యత మాది అని వారికి హామి ఇచ్చిరి. అందుకు హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌ఊద్ (ర) “ వర్తమాన ఖలీఫా గారి ఆదేశమును పాటించడం నా ప్రథమ కర్తవ్యం, వారికి నేను అవిధేయుడిగా మారుటను, లేని సమస్యలను సృష్టించుటను నేను మాత్రం భరించలేను” అని సమాధానం ఇచ్చి మదీనకు వెళ్ళిరి. వారిని గూర్చి ఒకరు ఇలా తెల్పిరి, నేను అనేక మంది అనుచరులను కలిసాను, కాని అబ్దుల్లా బిన్ మస్‌ఊద్ (ర) గారి ప్రపంచము పట్ల చూపించినంత విముఖత, పరలోకము పట్ల చూపించినంత అభిమానంను నేను మరే ఇతర అనుచరులలో చూడలేదు.

(అల్ అసాబ, ఫిత్తమీజిస్సహాబత్, సంపుటి 4, పుట 201. ప్రస్తవన ఇస్మఊ అబ్దుల్లాహ్, అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊదుల్ ఘప్పారి, ప్రచురణ దారుల్ కుతుబ్ అల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)

వ్యవహారికముగా వారు పరిశుద్ధతను ఇష్టపడేవారు, ప్రపంచం పట్ల విముఖత ఉన్నప్పటికి, సున్నితమైన, అందమైన దుస్తువులను ధరించేవారని, పరిమళాలను వెదజల్లే సువాసనను ఉపయోగించేవారని వారి సేవకుడు, బానిస, పనివారు వారిని గూర్చి తెల్పిరి. సుగంధ పరిమళం వెదజల్లడం వలన వచ్చేవారు అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ అని కటిక చీకటిలో కూడ గుర్తించేవారు. (అత్తబ్‌కాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 83-84. ...) అనగా వారు ప్రపంచ సామాగ్రిని ఉపయోగించినను ప్రపంచంపై మక్కువ చూపే వారు కాదు.

మరల హజ్రత్ బిలాల్ (ర) గారి కథనము మన ముందు గలదు. వారు అన్ని రకాల బాధలను, ఇబ్బందులను భరిస్తుండేవారు, అయినా కూడ వారు అల్లాహ్ అక్బర్ అని నినాదించే వారు. వారిని రాళ్ళపై, మండుచున్న ఇసుకలో లాగుకెళ్ళేవారు, అయినా కూడ వారు తమ విశ్వాసంపై స్థిరముగా ఉండిరి. అహద్, అహద్ అని అంటూ ఉండేవారు. లా ఇలాహ ఇల్లల్లాహు ముహమ్మద్ రసూలుల్లాహ్ అని పలుకేవారు.

(అత్తబుకాతుల్ కుబ్రా, లి ఇబ్నే అసద్ సంపూటి 3, పుట 124)

మరొక అనుచరుడు సఅద్ బిన్ మఆజ్ అన్సారి ఉండేవారు. బదర్ యుద్ధంలో వారు మదీన వాస్తవ్యులందరి వైపు నుండి ప్రాతినిధ్యం వహిస్తూ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమ్మకాన్ని పూర్తి చేసి చూపించిరి. ఈ విషయంలో వారు ఇలా విన్నవించుకొనిరి: ఓ రసూలుల్లాహ్! మేము మిమ్ము విశ్వసించాము, మిమ్ము బలపర్చాము, మీపై అవతరించిన గ్రంథము

సత్యమైనదని సాక్ష్యమిచ్చాము, మీ ఆదేశానుసారం ఎల్లప్పుడు ఆచరించి చూపెదమని వాగ్దానం చేశాము. కావున ఓ దైవ ప్రవక్త! మీ ప్రణాళిక ప్రకారం మీరు ముందుకు సాగండి, ఇన్షా అల్లాహ్ మమ్ము కూడ మీరు మీతో ముందుకు సాగడంనే చూస్తుంటారు. ఒకవేళ మీరు మమ్ము సముద్రంలో దూకమని ఆదేశించినచో, ఎలాంటి మొహమాటం లేకుండా మేము సముద్రంలో దూకెదము. అట్టి ఆదేశములో ఏ మాత్రం మడమ తిప్పము. శత్రువును ఎదురించుటలో కూడ మేము వెనుకాడము. మేము దృఢ సంకల్పముతో, స్థిరత్వంతో శత్రువులతో యుద్ధం చేయుదుము. అల్లాహ్ తాలా మా ద్వారా మీకు చేసిన వాగ్దానములను పూర్తి చేసి మీ కన్నులకు కనివిందు చేయుననే నమ్మకం మాకు గలదు. మీకు ఇష్టము వచ్చిన చోటుకి మమ్ము తీసుకవెళ్ళుము.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 421, బాబ్ బదర్ యుద్ధం, .........ప్రచురణ 2001)

వీరందరు తమ వాగ్దానాలను పూర్తి చేశారు. తమ నడవడికల ద్వారా ఒక ఉదాహరణను నిలిపినారు. అందుకే అల్లాహ్‌తాలా వారి పట్ల సంతృప్తిని వ్యక్తపర్చెను. ఇవి కొందరి అనుచరుల జీవన ఉదాహరణలు మాత్రమే. చరిత్ర వారి ఉదాహరణలతో నిండి ఉన్నది. వీరందరు మనకు ఆదర్శవంతులు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెల్పిరి: " పవిత్ర ఖుర్‌ఆన్‌ను వీడి విజయం పొందాలను కోవడం అసాధ్యం, ఇలాంటి విజయము కేవలం ఊహలకే పరిమితమవుతుంది. అయినా కూడ ప్రజలు అట్టి ఊహల వెనుకే పరుగిడుచున్నారు. అందుకే సహాబాల నడవడికను ఆదర్శముగా తీసుకోవలెను. చూడండి వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించినప్పుడు, ధార్మికమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చినప్పుడు వారి కోసం చేయబడిన ప్రతి వాగ్దానమును అల్లాహ్ తాలా పూర్తి చేసి చూపెను. స్వతంత్రముగా బయట తిరుగుటకే భయపడే వీరు రాజ్యాలను శాసించెదమని ప్రగల్భాలు పలుకుచున్నారని ప్రారంభములో వ్యతిరేకులు హేళన చేసేవారు, అయినా కూడ వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుటలో నిమగ్నమైపోయి శతాబ్దాలుగా వారికి దక్కని స్థాయిని వారు పొందిరి. వారు పవిత్ర ఖుర్‌ఆన్ మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానించే వారు, ప్రేమించేవారు. వారి అనుసరణలోనే రాత్రింభవళ్ళు గడిపేవారు, అవిశ్వాస కాలంలో వారు చేసిన ఏ పనిని కూడ ఇంత అభిమానంగా చేసినట్లు ఆనవాళ్ళు కనిపించవు. (అనగా వారు విశ్వసించిన తరువాత అవిశ్వాస కార్యకలాపాలు ఏమి చేయలేదు. కేవలం ఇస్లాం బోధనలను స్వచ్ఛమైన మనస్సుతో ఆచరించి చూపిరి.) ముసల్మానులు ఈ విధముగా నడుచున్నంత కాలము ఇస్లాం వైభవంతముగా, ప్రగతి పథములో ముందుకు సాగుతూవెళ్ళినది."(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 157, ఎడిషన్ 1985) ఇలాంటి కాలమున్నచో ఇస్లాం అభివృద్ధి పథంలో నడుచును.

మరొక సందర్భములో వారు (అ) సహాబాల ఘనతను గూర్చి తెల్పుచు ఇట్లనిరి: "అనుచరులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎంతగా అనుసరించేవారనగా, ఎంతగా విధేయతను చూపిరనగా వారి ఉదాహరణ మరే ఇతర ప్రవక్తల అనుచరులలో మనకు కనిపించదు. దైవాదేశములను ఎంతగా పాటించేవారనగా చివరికి పవిత్ర ఖుర్‌ఆన్‌లో వారిని గూర్చియే పొగడడం జరిగింది. ఇలా లిఖించబడింది. మద్యపాన నిషేదం విధించిన సమయంలో వారి పాత్రలలో ఉన్న మద్యం మొత్తమును వారు పారబోసిరి. ఫలితముగా అవి కాలువల వలే ప్రవహించినవి ఇలాంటి అద్భుత ఘటన మరే ప్రవక్త కాలంలో జరుగలేదు." ( అనగా ఒకసారి మద్యపానంను విడిచిన తరువాత జీవితంలో మరెప్పుడు అటువైపు ముఖం త్రిప్పలేదు.)" అలా వారు మద్యపానానికి బద్ధ శత్రువులుగా నిలిచారు. ఇది ఎంతటి పటిష్టమైన, నిశ్చలమైన విధేయతయో చూడండి. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎంతో అభిమానంతో, ఎంతో విధేయతతో, ఎంతో ఉత్సాహంతో అనుసరించిరి. అలా మరేవరు కూడ అనుసరించలేదు. మూసా (అ) సమాజ స్థితిని చూసినచో తెలియు విషయమేమనగా, వారు ఎన్నో సార్లు (హజ్రత్ మూసా) వారి(అ)పై రాళ్ల వర్షం కురిపించాలని చూసిరి. హజ్రత్ ఈసా అలైహిస్సలాం అనుచరులు సిద్ధాంత పరంగా ఎంతటి బలహీనులనగా చివరికి క్రైస్తవులే వారి బలహీనతలను అంగీకరించిరి. అంతేగాకా స్వయముగా హజ్రత్ ఈసా (అ) బైబిల్‌లో తమ అనుచరులకు నిర్లక్ష్య ధోరణి గలవారని భిరుదునిచ్చిరి. వారు తమ భోదకున్ని ఎంతో మోసం చేసిరి. అంతేగాకా వారి పట్ల అవిధేయతను చూపిరి. కష్టకాలంలో వారు విడిపోయిరి. ఒకరు వారి (అ)ను పట్టించగా, మరొకరు వారి (అ)ని శపించి, తిరస్కరించిరి. కాని సహాబాలు ఎంతటి పటిష్టతతో తమ ప్రాణాలను అర్పించిరనగా చివరికి అల్లాహ్ తాలా వారి త్యాగానికి సాక్షమిచ్చెను. వారు దైవ మార్గంలో తమ ప్రాణాలను అర్పించుటకు వెనుకాడలేదు. విశ్వాసపు లక్షణాలన్ని వారిలో ఉద్భవించినవి. ఆరాధకులు, శ్రామికులు, దాతలు, సహసవంతులు, విశ్వసనీయత వంటి విశ్వాస షరతులు మరో జాతి అనుచరులలో కనిపించవు."

"మరల వారిట్లనిరి: " ఇస్లాం ప్రారంభములో సహాబాలు ఎదుర్కొన్న కష్టాలు, అనుభవించిన బాధలు కూడ మరె జాతి ప్రజలు అనుభవించలేదు. ఈ సహసవంతమైన జాతివారు కష్టాలను ఎదుర్కొనుటకు సిద్దపడ్డారు గాని ఇస్లాంను వదిలివేయుటకు సిద్ధముగా లేకుండిరి. చివరికి ఆ కష్టాలు వారిని వారి జన్మస్థలంను వీడి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వలస వెళ్ళునట్లు చేసినవి. అవిశ్వాసుల అల్లరులు దేవుని దృష్టిలో కూడ హద్దులు మీరినప్పుడు, వారు శిక్షించుటకు అర్హులైనప్పుడు అల్లాహ్ తాలా వారిని శిక్షించుటకు సహాబాలను నియమించెను. అలా రాత్రింభవళ్ళు మస్జిద్‌లో నమాజ్ సల్పు జమాఅత్ సంఖ్యా పరంగా తక్కువగా ఉండి, వారి వద్ద ఎలాంటి యుద్ధ సామాగ్రి లేకున్నను వ్యతిరేకుల అల్లరులను అడ్డుకోవడం కోసం యుద్ధ మైదానంలో అడుగు పెట్టవలసి వచ్చినది. ఇస్లాం యుద్ధాలన్ని ప్రతిఘటించు యుద్ధాలు మాత్రమే."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 137-138, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరొక సందర్భములో వారిట్లనిరి: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరుల కాలమును చూసినచో ఒక పాత్రకు మెరుపులు దిద్దిన తరువాత ఎలా మెరుస్తుందో అలాగే వారు తేజోవంతులుగా సాధారణమైన జీవితమును గడిపేవారని తెలుస్తుంది. అంతేగాకా వారి హృదయాలు దైవ వాక్కుల కాంతులలో ప్రకాశవంతమై, తుచ్చ మలినం, తుప్పు నుండి పరిశుభ్రమైనవి. అంతేగాకా **ఖద్ అఫ్‌లహ్ మన్ జక్కాహ్** (అశ్శంష్: 10) కు అనుగుణముగా మారిరి." (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 15, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్ ) మరల వారిట్లనిరి: " మానవుడు ఇలా పవిత్రుడైనచో తమను తాము మెరుపులు దిద్దిన పాత్ర వలే మెరుగు పర్చుకున్నచో అల్లాహ్ తాలా కానుకల అహారము వారి హృదయములో వేయబడును. కాని నేడు **ఖద్ అఫ్‌లహ్ మన్ జక్కాహ్** కు అనుగుణముగా మారిన వారెందరు ఉన్నారు."

( మల్ఫూజాత్ సంపుటి 6, పుట 15 అనుబంధము, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మనము మనలను సంస్కరించుకొనుటకు ప్రయత్నించవలెను. తమ హృదయ పాత్రలను శుభ్రము చేసుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినప్పుడు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియమైన దాసున్ని ఈ కాలములో స్వీకరించినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సులాం ఉపదేశించిన విషయాలన్నింటిని ఆచరించుటకు ఎల్లప్పుడు ప్రయత్నించవలెను. అప్పుడే మనము నిజమైన ముసల్మానులుగా గుర్తించబడుదుము. అల్లాహ్ తాలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాకా!.

# జుమా ప్రసంగము

గత ఖుత్బాలో నేను అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ స్థాయి, వారి ప్రత్యేకతలు, వారి ఆదర్శములను ప్రస్తావించి యుంటిని. అనుచరులైన కొందరి జీవితముల సంఘటనలు కూడ ప్రస్తావించియుంటిని. ఇంకా చెప్పాలని భావించినను సమయభావము వలన చెప్పలేక పోతిని. కనీసం నేను నోట్స్ వ్రాసుకున్నంత వరకైనా చెప్పవలసియున్నదని తరువాత సభ్యుల ఉత్తరముల ద్వారా నేను భావించితిని.

సున్నితమైన సందర్భమున సరియైన నిర్ణయము తీసుకొని ముస్లిముల శక్తిని మరింత బలోపేతం చేయుటకు తమ అధికారములను కూడ అనుచరులు వదులుకొనిరి. ఈ పరస్పర సహకారమే నేడు ముస్లిములను ఒక గొప్ప శక్తిగా మార్చవచ్చును. నేడు ముస్లిములకు దీని అవసరమెంతో గలదు. పరస్పరం ఎలా సహకరించుకోవలెనో ముస్లిం నాయకులు తెలుసుకొన్నచో ఎంత బాగుండును.

నేడు ప్రపంచ శాంతికి మూలము న్యాయము, నిజాయితిని పాటించుటయే. మా ఇష్టము ప్రకారము నడుచుకోగలరు లేనిచో మేము మీకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టుతామని బెదిరించడంతో శాంతి ఏర్పడదు. చాలా ముస్లిం దేశములలో ప్రజల నుండి పన్నులు వసూలు చేసి వారి ప్రగతి కొరకు ఖర్చు చేసే బదులు తమ నిధులను నింపుకొంటున్నారు. కాని ప్రవక్త ప్రేమ, అనుచరుల ప్రేమ అని నినాదాలు చేస్తారు.

ప్రచారము చేయు అతి తెలివైన నైపున్యత హజ్రత్ ముస్అబ్‌నకు యుండెను. చాలా ఆప్యాయతతో ప్రచారము చేసేవారు. ప్రచారము అందించే సమయమున మీకిష్టమున్నచో నా మాటలు వినుము, ఇష్టము లేనిచో లేచి పోగలరని ప్రజలతో అనేవారు. ఈ విధముగా మదీనాలోని అపరిచయస్తులకు వారు సత్య సందేశమంచిరి. వారి ప్రచారము వలన చాలా మంది ఇస్లాంలో చేరిరి.

వారి మహాగొప్ప దైవభక్తికి ఇది చిహ్నము. ఇదే స్థితి మానవునికి దైవభీతి కలిగించును. అనంతరం మానవుడు సత్కర్మలు చేయుటకు కూడ ప్రయత్నించును. ప్రతి సమయమున అల్లాహ్‌ను గుర్తు చేసుకుంటారు. ప్రతి సారి వారి ఈ స్థితి కొనసాగుటతో తమను తాము స్వర్గములో పరిగణించేవారు. ఈ విషయము వారు స్వర్గీయులలోని వారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందేవారని నిశ్చయముగా తెలుపును.

హజ్రత్ అబీ గొప్ప విద్యావేత్త, పవిత్ర ఖురాన్ జ్ఞానము వారిలో చాలా వుండెను. సమావేశాలల్లో జ్ఞాన సంబంధమైన విషయాలు చర్చించేవారు. అందరిలో వారిది ఉన్నత స్థానముండెను. ఇలాంటి ఉన్నత స్థానం గల అనుచరుల ఔదార్యము నేటికి కొనసాగుతుంది. వారి మాటలతో మనం లబ్ది పొందుతున్నాము.

వాస్తవానికి ఒక మహా గొప్ప చక్రవర్తి అయిన నిరుపేద ధర్మమూర్తుని పట్ల ఎంతో నాజూకైన కాలమున విశ్వసనీయతతో ప్రేమ, అనురాగముతో కూడిన హృదయముతో సహకరించిరి. ఆ కాలములో భవిష్యత్తులో అభివృద్ధి చెందు విషయము అటుంచితే స్వయముగా ఆ సంస్కర్త ప్రాణము కూడ కొన్ని రోజులలోనే గాలిలో కలిసిపోయే ప్రమాదముండెను. ఈ విశ్వసనీయత సబంధము విశ్వాస శక్తి వల్లనే యుండెను. అతి దాహము గల వ్యక్తి నిస్సహాయ స్థితిలో తియ్యని చెలిమ వద్ద యున్నట్లు వారు తమ ప్రాణములు సమర్పించుటకు సిద్ధముగా యుండిరి.”

ఈ ప్రకాశవంతమైన నక్షత్రముల అడుగుజాడలలో నడుచుచు మనము అల్లాహ్ తఆలా అతని ప్రవక్తను ప్రేమించు వారయ్యేటట్లు అల్లాహ్ తఆలా మనందరిని అనగ్రహించుగాక! మన ప్రతి పని అల్లాహ్ తఆలా ప్రీతిని పొందే విధముగా యుండుగాక! (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 22 డిసంబర్ 2017 (22 ఫతహ్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత ఖుత్బాలో నేను అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ స్థాయి, వారి ప్రత్యేకతలు, వారి ఆదర్శములను ప్రస్తావించి యుంటిని. అనుచరులైన కొందరి జీవితముల సంఘటనలు కూడ ప్రస్తావించియుంటిని. ఇంకా చెప్పాలని భావించినను సమయభావము వలన చెప్పలేక పోతిని. కనీసం నేను నోట్స్ వ్రాసుకున్నంత వరకైనా చెప్పవలసియున్నదని తరువాత సభ్యుల ఉత్తరముల ద్వారా నేను భావించితిని. తద్వారా అనుచరుల గురించి ఒక అవగాహన కలుగవచ్చును. వారి త్యాగములు తెలియును. వారి ఆదర్శములను మనము ఆచరించుటకు శ్రద్ధ కలుగును. కనుక నేడు ఈ అంశము గురించే కొన్ని విషయములు నేను తెలుపుతాను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గొప్ప అనుచరుడు ఉబైదహ్ బిన్ జర్రాహ్ అను నామముతో యుండిరి. ఒక అనుచరునిగా వారికి ఒక ఉన్నత స్థానము యుండెను. ఇంకా అనేక విశిష్టతలు కూడ కలిగియుండిరి. కాని నిజాయితి గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వారు పట్టా పొందిరి. దీని గురించి కథనములలో ఇట్లు ప్రస్తావన గలదు. నజ్రాన్ బృందము వచ్చినప్పుడు పన్ను వసూలు చేయుటకు ఒకరిని పంపగలరని వారు కోరెను. అన్ని రకాలుగా నిజాయితి పరుడైన వ్యక్తిని నేను మీతో పంపుతానని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ బిరుదుతో ఎవరిని సత్కరిస్తారోనని అనుచరులు తలలు పైకెత్తి ఆసక్తితో చూడసాగిరి. అబూ ఉబైదహ్ ! నిలబడుమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పి, అక్కడికి వెళ్లమని ఆదేశించిరి.

(సహి బుఖారి, కితాబుల్ మఘాజి, బాబ్ కిస్సతుల్ ఏహెలే నజ్రాను, హదీస్ 4380)

వారి గురించి గల ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో ఆదేశమును హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రతి పక్షమునకు ఒక నీతిమంతుడుండును. నా పక్షములో అబూ ఉబైదహ్ బిన్ అల్ జర్రాహ్ నీతిమంతులు.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబ్, హదీస్ 3744)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఎంత గొప్ప బిరుదుతో సత్కరించిరి. అలాగే ఉహద్ యుద్ధములో జరిగిన సంఘటన కూడ తమరికి గొప్ప స్థానాన్ని కల్పిస్తుంది.

ఉహద్ యుద్ధములో శత్రువుల వైపు నుండి భారిగా రాళ్ళ వర్షం కురుస్తున్నప్పుడు, ఈ యుద్ధములో ముస్లింను మొదలు విజయము వరించింది. కాని ఒక ప్రదేశాన్ని వదులుట వలన అవిశ్వాసులు మళ్ళీ దాడి చేసినారు. ఆ సంధర్బంలో అవిశ్వాసులు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు రాళ్లు విసిరినారు. హుజూర్ (స.అ) కు కొన్ని రాళ్లు చాలా భలంగా తగిలాయి. వారు విసిరిన రాళ్ల వలన తమరు (స.అ) ముఖమునకు ధరించిన రెండు కడియములు విరిగి తమరి బుగ్గలో కుచ్చుకున్నవి. అబూ ఉబైదహ్ (రజి) గారు తమరి బుగ్గల నుండి ఆ కడియములను తొలగించారు. హజ్రత్ అబూ బకర్ రజియల్లాహు అన్హూ ఇట్లనిరి, ఆ కడియాన్ని తొలగించు సమయంలో

అబూ ఉబైదహ్ గారు అకస్మాత్తుగా వెనక్కు పడిపోయారు. అందుచేత అబూ ఉబైదహ్ గారి ముందు దంతము విరిగి పోయింది. అయినా కూడ రెండవ కడియమును కూడ తమ దంతాలతోనే తొలగించి మరో దంతాన్ని కోల్పోయారు. ప్రేమను,అభిమాన్నాన్ని వ్యక్తపరచు ఈ సంఘటన అబూ ఉ బైదహ్ జ్ఞాపకాన్ని ప్రపంచమున్నంత వరకు సజీవంగా వుంచును. రెండు ముందు దంతాలు విరిగిన అబూ ఉబైదహ్ వలే మరెవ్వరు అందముగా లేరని ఆ కాలములో అనుచరులు అనేవారు.

(అత్తబుకాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 218.......)

సాధారణంగా దంతాలు విరిగిన వారి ఆకారంలో మార్పు వస్తుంది కాని అతని రెండు దంతాలు విరిగినా కూడ అందము పెరిగింది.

అలాగే వారి నిరాడంబరత, పరస్పర సహాయము, వివేకముతో పని చేయుట గురించి ఒక సంఘటన ఇట్లు గలదు. ఒక యుద్ధములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమర్ బనిల్ ఆస్‌ను సైన్యమునకు సైన్యాధికారిగా నియమించి పంపిరి. అక్కడికి చేరుకున్న తరువాత శత్రువుల సంఖ్య ఎక్కువున్నదని తెలిసినది. వారి సైన్యములో అధికముగా గ్రామీణలుండిరి. ముహాజిర్లు, పెద్ద అనుచరులు చాలా తక్కువ యుండిరి. కనుక మరింత సైన్యము పంపాలని ఉమర్ బనిల్ ఆస్ కోరిరి. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్ జర్రాహ్ నాయకత్వములో మరొక సైన్యమును పంపిరి. ఇద్దరు కలిసి పరస్పరం సహకరించుకొంటూ పని చేయాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఆదేశించిరి. కాని ఈ సైన్యము నాకు సహాయముగా వచ్చినందున నా ఆధ్వర్యములో పని చేయునని భావించెను. కనుక అబూ ఉబైదహ్ బిన్ అల్ జర్రాహ్ గారి సైనికులకు నేరుగా ఆదేశములివ్వడం మొదలు పెట్టెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను స్వతంత్ర నాయకునిగా చేసి పంపినను పరస్పర సహకారముతో పనిచేయాలని ఆదేశించినందున వారు ఈ సందర్భమున వివాదము మొదలు పెట్టే బదులు మీరు నా మాట విన్నా వినకున్నా నా తరపున మీకు పూర్తి సహకారం లభించునని తెలిపిరి.

(అల్ అసాబత్ ఫిత్తమీజి అస్సహాబత్ సంపుటి 3, పుట 477ఆమిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ జర్రహ్...)

కనుక ఇటువంటి సున్నితమైన సందర్భమున సరియైన నిర్ణయము తీసుకొని ముస్లిముల శక్తిని మరింత బలోపేతం చేయుటకు తమ అధికారములను కూడ వదులుకొనిరి. ఈ పరస్పర సహకారమే నేడు ముస్లిములను ఒక గొప్ప శక్తిగా మార్చవచ్చును. నేడు ముస్లిములకు దీని అవసరమెంతో గలదు. పరస్పరం ఎలా సహకరించుకోవలెనో ముస్లిం నాయకులు తెలుసుకొన్నచో ఎంత బాగుండును. ప్రభుత్వాన్ని న్యాయంగా నడుపుట, మరియు శత్రువుల విశ్వాసాన్ని గెలుపొందు ఉదాహరణలు కూడ హజ్రత్ అబూ ఉబైదహ్ గారి నుండి పొందవచ్చును. రోమ్ చక్రవర్తి దేశ సైనికులందరిని ముస్లింల పై దాడి చేయుటకు పంపినపుడు హజ్రత్ అబూ ఉబైదా గారు ముస్లిం సైన్యాధిపతిగా వ్యవహరిస్తుండెను. మొదలు ముస్లింలు విజయాన్ని పొంది ఎన్నో ప్రదేశాలను వశపరుచుకున్నారు. ఆ తరువాత రోమ్ చక్రవర్తి మరింత సైన్యాన్ని పంపెను. హజ్రత్ అబూ ఉబైదహ్ సైన్యాధికారుతో సలహా తీసుకొని వశపరుచుకున్న కొన్ని పట్టణాలను వదిలేయాలని సంధర్భోచితముగా నిర్ణయం తీసుకున్నారు. వశపరుచుకున్న తరువాత అక్కడి ముస్లిమేతరుల నుండి రక్షణ చర్యల నిమిత్తం తీసుకున్న పన్నును మేము మీ రక్షణ విధులను నిర్వర్థించలేమని అనుచు కొన్ని అక్షల రూపాయలను వారికి తిరిగి ఇచ్చెను. ఈ న్యాయ, సుపరిపాలన ప్రభావం వలన స్థానిక క్రైస్తవులు ముస్లింలకు వీడ్కోలు పలకుతూ ఏడవ సాగిరి. దేవుడు మిమ్ములను త్వరగా తిరిగి తీసుక రావాలని మనస్ఫూర్తిగా దువా చేస్తుండిరి.

(సిరతు స్సహాబ, సంపుటి 2, పుట 129, సిరతు అబూ ఉబైదత్ బిన్ జర్రాహ్(ర), ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

ఆన్ హజ్రత్ సల్లం (స.అ) సహవాసములో వుంటూ న్యాయానికి భూత, భవిష్య కాలంలో ఊహించని గొప్ప స్థానాన్ని స్థిరపరిచారు. నేడు ప్రపంచ శాంతికి మూలము న్యాయము, నిజాయితిని పాటించుటయే. మా ఇష్టము ప్రకారము నడుచుకోగలరు లేనిచో మేము మీకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టుతామని బెదిరించడంతో శాంతి ఏర్పడదు. చాలా ముస్లిం దేశములలో ప్రజల నుండి పన్నులు వసూలు చేసి వారి ప్రగతి కొరకు ఖర్చు చేసే బదులు తమ నిధులను నింపుకొంటున్నారు. కాని ప్రవక్త ప్రేమ, అనుచరుల ప్రేమ అని నినాదాలు చేస్తారు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన అయిన హజ్రత్ అబ్బాస్ కూడ యుండిరి. దానము, బంధుత్వమును నెరుపుటలో చాలా ఖ్యాతి గడించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఖురైషీయులలో అబ్బాస్ గొప్ప దానకర్త, బంధుత్వమును నెరపువారు. ఇది విని అబ్బాస్ 70 బానిసలకు స్వతంత్రము పలికిరి. వారి దాన ధర్మముల ప్రామాణికమిది.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 62, అబ్బాస్ బిన్ అబ్దుల్ ముతల్లబ్ (ర), ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003)

ఇంకా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిన్నాన కుమారులు హజ్రత్ జాఫర్ గారు కూడ యున్నారు. హజ్రత్ అలీ గారి స్వంత సోదరులు. వారు కూడ ఆరంభ కాలములోనే ఇస్లాం స్వీకరించు అనుగ్రహము పొందిరి. మక్కాలోని క్లిష్ట పరిస్థితుల వలన ఎబిసీనియా వలస పోయిరి. మక్కా వారికి తెలియగానే అనేక కానుకలిచ్చి తమ నాయకులను ఎబిసీనియా పంపిరి. అక్కడి నాయకులు, తదితరులకు కూడ కానుకలు పంపిరి. మా జాతిలోని కొందరు అవివేక నవయువకులు తమ మతమును వీడి మీ దేశమునకు వచ్చినారు. ఇక్కడ వారు మీ మతమును కూడ స్వీకరించలేదు. వారొక నూతన మతమును ఎన్నుకున్నారు. ఏది ఏమైనప్పటికి నజాషీ మక్కా అవిశ్వాసుల అభిప్రాయము విన్న తరువాత ముస్లిములను తమ రాజ దర్బారుకు పిలిచెను. మాతో ఎలా వ్యవహరించబడునోనని ముస్లిములు ఎంతో ఆందోళన చెందుచుండిరి. మీరు తమ ధర్మమును ఎందుకు వీడినారు? గత మతమును స్వీకరించలేదు లేదా మా మతము క్రైస్తవమును కూడ స్వీకరించలేదే ఎందుకని నజాషీ ప్రశ్నించెను. హజ్రత్ జాఫర్ రజియల్లాహు అన్హు ముస్లిముల తరపున ప్రాతినిధ్యము వహించుచు ఇట్లు సమాధానమిచ్చిరి. ఓ మహారాజా! మేము మూర్ఖుల జాతిగా యుంటిమి. విగ్రహములను పూజించేవారము. మృతి చెందిన పశువులను తినేవారము, నేరములు, బంధువులతో దుష్ప్రవర్తన మా అలవాటు. మాలోని బలవంతుడు బలహీనున్ని దోచుకునేవారు. ఈ స్థితులలో అల్లాహ్ మాలో ఒక ప్రవక్తను పంపెను. అతని మంచితనము, సత్యము, నిజాయితి, పవిత్రత, గొప్ప వంశము గురించి మాకు బాగుగా తెలుసు. అతడు మమ్ములను దైవ ఏకత్వము, ప్రార్థన వైపు ఆహ్వానించెను. దేవునితో సమానులుగా మరెవరిని జోడించకూడదని అతడు మాకు బోధించెను. అతడు మాకు సత్యము, నిజాయితి. బంధుత్వ గౌరవము, పొరుగువారితో సత్ప్రవర్తన, అనవసరముగా యుద్ధము, రక్తపాతమునకు పాల్పడకూడదని బోధించెను. ఏకేశ్వరున్ని ఆరాధించాలని అతడు మమ్ములను ఆదేశించెను. మేమతన్ని స్వీకరించినాము. అతని మాటలను పాటించుచున్నాము. ఈ కారణము వలన మా జాతీయులు మాకు వ్యతిరేకులుగా మారిరి. మమ్ములను బాధించడం, ఇబ్బంది పెట్టడం మొదలు పెట్టిరి. తలమించిన భారమైనప్పుడు మేము మా దేశమును వీడి మీ శరణములో వచ్చినాము. ఎందుకనగా మీ నీతి, నిజాయితి ప్రఖ్యాతి చెందెను. ఓ మహా రాజా! మీ దేశములో మాపై ఎలాంటి దౌర్జన్యము జరగదని మేము ఆశించుచున్నాను. నజాషీ ఈ మాటలు విని చాలా ప్రభావితమైరి. మీ ప్రవక్తపై అవతరించిన శాసనములో కొంత భాగము చదివి వినిపించగలరని నజాషి అనెను. అందుకు వారు మర్యమ్ అధ్యాయములోని కొన్ని సూక్తులను మధుర స్వరముతో వినిపించిరి. విని నజాషీ రోధించసాగెను. అల్లాహ్ ప్రమాణము ఈ శాసనము మూసా (అ) శాసనము ఒకే చెలిమ నుండి వెలువడినట్లున్నది. నేను మీతో వీరిని పంపను, వీరు ఇక్కడే ఉంటారని మక్కా ప్రతినిధులకు తేల్చి చెప్పెను. మక్కా ప్రతినిధులు సలహా చేసుకొని వీరు యేసును మీ విశ్వాసము ప్రకారము నమ్మక, తక్కువ స్థాయి ఇస్తారని తెలిపిరి. రాజు మరల ముస్లిములను పిలిచెను. ఈసా అలైహిస్సలాం గురించి విశ్వాసము అడిగెను. అందుకు హజ్రత్ జాఫర్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఈ విషయము గురించి మా ప్రవక్తపై శాసనము అవతరించినది. మేము కన్యా అయిన మరియమ్మ కుమారుడు ఈసా అలైహిస్సలాంను దైవదాసులు, దైవ ప్రవక్త అని నమ్ముతాము. నజాషీ క్రింది నుండి ఒక పుల్ల తీసి మీరు చెప్పినదాని

ప్రకారము ఈసా అలైహిస్సలాం స్థాయి ఈ పుల్ల కంటే ఎక్కువ లేదు. మీకిక్కడ పూర్తి స్వాతంత్ర్యము గలదని నజాషీ అనెను.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 1, పుట 539-541, మస్నద్ జాఫర్ బిన్ అబుతాలిబ్, హదీస్ 1740)

వారి (అనగా జాఫర్) వివేకము, తెలివి తేటలు ముస్లిములు అక్కడ ఉండేటట్లు చేసెను.

మరో అనుచరుడు ముస్అబ్ బిన్ ఉమైర్ గారుండిరి. వారి తల్లి అత్యంత ధనవంతురాలు. వీరు చాలా ధనికులు. ఎంతో గారాబంగా, సకల సౌకర్యాలతో పెరిగిరి. చాలా అందమైన వస్త్ర ధారణ ధరించేవారు. చాలా అందమైన నవయువకులు.

(అత్తబుఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 62.ముసైబిన్ ఉమైర్ (ర) ప్రచురణ దారుల్ అహ్యా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996)

ఒక రోజు ముస్అబ్ బిన్ ఉమైర్ ఒక సమావేశములో వచ్చినప్పుడు వారి వస్త్రములలో చర్మముతో అతుకులు వేసియుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దీన స్థితిని చూచిరి. అనుచరులు కూడ వారీ స్థితిని చూచి తలదించుకొనిరి. సమావేశమునకు వచ్చి ముస్అబ్ సలాం చేసినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హృదయపూర్వకముగా సలాంనకు సమాధానిమిచ్చిరి. ఈ ధనికుని గత ఆడంబరమును ప్రస్తుత స్థితితో పోల్చుకొని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కనుల నుండి కన్నీరు కారెను. అనంతరం వారిని ప్రోత్సహించుచు ఇట్లనిరి. అల్‌హందులిల్లాహ్. ప్రాపంచికులకు వారి ఐశ్వర్యము లభించుగాక! మక్కాలో ముస్అబ్ కంటే అధిక ధనికున్ని నేను మరెవరిని చూడలేదు. వీరు తమ తల్లిదండ్రులకు చాలా ప్రియమైన సంతానముగా యుండిరి. తినుటకు, త్రాగుటకు అన్ని రకాల వరములు వారికి అందుబాటులో యుండెను. కాని అల్లాహ్, అతని ప్రవక్త ప్రేమ వారిని ఈ స్థితికి చేర్చెను. అతడు దైవ ప్రసన్నత కొరకు సర్వమును వదులుకొనెను. అనంతరం అతని ముఖానికి కాంతిని ప్రసాదించెను.

(అత్తబుఖాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 62.ముసైబిన్ ఉమైర్ (ర) ప్రచురణ దారుల్ అహ్యా అత్తరాసుల్ అరబి, బెహ్రూత్ 1996)

ప్రచారము చేయు అతి తెలివైన నైపున్యత హజ్రత్ ముస్అబ్‌నకు యుండెను. చాలా ఆప్యాయతతో ప్రచారము చేసేవారు. ప్రచారము అందించే సమయమున మీకిష్టమున్నచో నా మాటలు వినుము, ఇష్టము లేనిచో లేచి పోగలరని ప్రజలతో అనేవారు. ఈ విధముగా మదీనాలోని అపరిచయస్తులకు వారు సత్య సందేశమంచిరి. వారి ప్రచారము వలన చాలా మంది ఇస్లాంలో చేరిరి. (సిరత్ ఇబ్నే హష్షామ్, పుట 311)

హజ్రత్ సాద్ బిన్ రబీ మదీనాలో నివసించు ఒక అన్సారి అనుచరుడు. హిజ్రత్ (ప్రస్థానము) తరువాత ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరభావ వ్యవస్థను స్థాపించారు. హజ్రత్ సాద్ బిన్ రబీ గారిని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔఫ్ గారికి సోదరునిగా చేసినారు. వారు వారిని ఇంటికి తీసుక వెళ్ళి మంచి అతిథ్యమిచ్చి నా ఆస్తిలో సగభాగాన్ని మీకిచ్చి సోదరభావాన్ని పెంపొందించుకోదలచానని సాద్ బిన్ రబీ గారు తన కోరిక వ్యక్తపరిచారు. అంతేగాక నాకు ఇద్దరు భార్యలు గలరు మీరు కోరుకున్న వారికి నేను విడాకులు ఇస్తాను వారిని మీరు వివాహమాడండి అని కూడ విన్న వించారు. కాని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఔఫ్ గారు ఈ ప్రతిపాదనలను తిరస్కరిస్తూ మీ ఆస్తి, మీ సతీమనులు సుఖంగా వుండాలని అల్లాహ్‌ను కోరుకుంటాను. నేను ఒక వ్యాపారస్తున్ని నా బ్రదుకుదెరువు నేను చూసుకోగలను, మీరు నాకు మార్కెట్‌కు దారి చూపండి మీ భావాలకు కృతజ్ఞతలు తెలుపుతాను.

(సహి బుఖారి, కితాబుల్ మనాకిబుల్ అన్సార్, హదీస్ 3780-3781)

ఇలా వారు వ్యాపారాన్ని ఆరంభించి కొన్ని లక్షలు, కోట్లు సంపాదించి గొప్ప వ్యాపారస్తునిగా పేరు సంపాదించుకున్నారు.

హజ్రత్ సాద్ బిన్ రబీ ఉహద్ యుద్ధములో పాల్గొని అల్లాహ్ మార్గములో మరణించారు. ఈ సంఘటన చరిత్రలో ఇలా పొందపరిచారు. అబీ బిన్ కాబ్ ఇలా ప్రస్తావించారు, సాద్ బిన్ రబీ ని శత్రువులు చుట్టుముట్టుట నేను చూసాను అతని పరిస్థితి ఎలా వుందో తెలుసుకోండని ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. సాద్‌ను పిలుస్తూ అతన్ని వెతుక్కుంటూ సాద్ వరకు చేరినాను. సాద్ గాయపడి ఒక చోట పడివున్నారు. ఆన్ హజ్రత్ సల్లం (స.అ) నన్ను మీ వద్దకు పంపించారు, మీకు సలాం చెప్పి మీ పరిస్థితిని తెలుసుకొనుటకు నన్ను ఆదేశించారు. హజ్రత్ సాద్ ఇట్లు సమాదానమిచ్చిరి, ఆన్ హజ్రత్ సల్లం కు నా సలాం చెప్పండి మరియు బల్లెము, బాణములతో నేను గాయాలపాలయ్యానని చెప్పండి. బ్రతుకు మీద ఆశ లేకుండెను. ఆ సమయంలో ఇలా విన్నవిస్తున్నారు, ఓ దైవ ప్రవక్త పూర్వ ప్రవక్తలు తమ జాతితో ఎంత సంతోషాన్ని పొందారో అంతకంటే అధికంగా మాతో మీరు సంతష పడాలి, సాలం తరువాత నా జాతికి నేనిచ్చు సందేశమేమనగా దైవ ప్రవక్త మీలో నున్నంతరకు ఆ న్యాసమును రక్షించుట మీ కర్తవ్యము. మీలో నుండి ఎవరైనా ఈ విషయము పట్ల నిర్లక్ష్యం వహించినచో అంతిమదినమున అల్లాహ్ తాలా సమక్షములో తలెత్తుకోలేరని గుర్తుంచుకోండి. ఈ సందేశానిచ్చి వారు మరణించారు.

( అసదుల్ ఘాబా, సంపుటి 2, పుట 214)

హజ్రత్ ఉసైద్ బిన్ హజీర్ అన్సారి గారికి హజ్రత్ ముస్అబ్ ద్వారా ఇస్లాం స్వీకరించే అనుగ్రహము లభించెను. వారి ఆధ్యాత్మిక స్థాయి గురించి కథనములలో ఇట్లు గలదు. వారిట్లనేవారు. నాకు మూడు స్థితులు ఎదురగును. వాటిలో ఏ ఒక్క స్థితి యున్నప్పుడైనా నా మరణము వచ్చినచో నేను నన్ను స్వర్గవాసులలో భావించెదను. మొదటి విషయమేమనగా నేను పవిత్ర ఖుర్ఆన్ పఠిస్తాను లేదా మరెవరైనా పఠించినా అల్లాహ్ తఆలా భీతి నన్ను ఆవహించుకొనును. అది ఎల్లప్పుడు యున్నచో తనను తాను నేను స్వర్గవాసులలో పరిగణించెదను. రెండవ విషయమేమనగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రసంగించేటప్పుడు నేను చాలా శ్రద్ధతో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశమును వింటాను. అప్పుడు నా స్థితి ఎట్లుండునో అది ఎల్లప్పుడు కొనసాగినచో తనను తాను నేను స్వర్గవాసులలో పరిగణించెదను. మూడవ విషయమేమనగా నేను ఏదైనా జనాజాలో పాల్గొన్నప్పుడు ఇది నా జనాజయే, నన్నే ప్రశ్నించుచున్నారని నేను భావించెదను. ఈ స్థితి కూడ ఎల్లప్పుడు కొనసాగినచో తనను తాను నేను స్వర్గవాసులలో పరిగణించెదను.

(మజ్‌మఅ-ఏ- జవాహిద్, సంపుటి 9, పుట 378)

వారి మహాగొప్ప దైవభక్తికి ఇది చిహ్నము. ఇదే స్థితి మానవునికి దైవభీతి కలిగించును. అనంతరం మానవుడు సత్కర్మలు చేయుటకు కూడ ప్రయత్నించును. ప్రతి సమయమున అల్లాహ్‌ను గుర్తు చేసుకుంటారు. ప్రతి సారి వారి ఈ స్థితి కొనసాగుటతో తమను తాము స్వర్గములో పరిగణించేవారు. ఈ విషయము వారు స్వర్గీయులలోని వారు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందేవారని నిశ్చయముగా తెలుపును.

నమాజ్‌ను చాలా ఇష్టపడు వ్యక్తిత్వము తమరిది. తమ వీది మసీదులో ఇమామ్‌గా వుండేవారు. అనారోగ్య స్థితిలో కూడా మసీదులో నమాజ్ చేయుటకు వచ్చేవారు. నిలబడి నమాజ్ చేయని సంధర్భంలో కూడా సామూహిక నమాజ్ పుణ్యాన్ని పొందుటకు మసీదుకు వచ్చి కూర్చొని నమాజ్ చేసేవారు.

(అత్తబ్‌కాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 307)

ఇది వారు మనకు చూపిన ఆదర్శ మార్గము. వారు మంచి సలహాలు ఇచ్చేవారు. హజ్రత్ అబుబకర్ (రజి) ఇట్లనేవారు, హజ్రత్ ఉసైద్ అభిప్రాయము వచ్చిన తరువాత విభేదించుట సమంజసం కాదు.

హజ్రత్ అబుబకర్ (రజి) మరియు హజ్రత్ ఉమర్ (రజి) గారి కాలాన్ని పొందారు. హజ్రత్ ఉమర్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలో వారు పరమపదించారు. ఖిలాఫత్ పట్ల అసాధారణ విధేయతను చూపినారు. తమరు ఓస్ తెగకు నాయకునిగా వుండేవారు. మదీనాను వేరే ఏ తెగ విభేదించినా విభేదించకపోయినా మన తెగవారు మాత్రం విభేదించకూడదని మరియు హజ్రత్ అబుబకర్ (రజి) గారి బైత్ తప్పక చేయాలని తమ తెగవారికి హితబోధ చేసిన వ్యక్తి తమరు.

(అసదుల్ ఘాబా, సంపుటి 1, పుట 131-132)

మరో అన్సారి అనుచరుడు ఉబై బిన్ కాబ్ యుండిరి. వారు కూడ చాలా వరకు ఆచరించే ధర్మపండితులు. క్రమం తప్పకుండా ఆంహజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక ఐదు పూటల నమాజ్ చదివేవారు. నమాజులు సలుపుట గురించి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశము ఇట్లు వినిపించిరి. ఫజర్ నమాజ్ తరువాత వారు సల్లల్లాహు అలైహి వసల్లం కొందరి వ్యక్తుల గురించి వారు నమాజుకు ఎందుకు రాలేదని అడిగిరి. అనంతరం వారిట్లనిరి. రెండు నమాజులు అనగా ఫజర్, ఇషా బలహీన విశ్వాసులు, దాంబికులపై చాలా భారమగును. ఈ రెండు నమాజులకు ఎంత పుణ్యమున్నదో తెలిసినచో మోకాళ్లతో నడవవలసి వచ్చినను వారు తప్పక నమాజులలో హాజరగుదురు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 7, పుట 135)

సమస్యల పరిష్కార విషయంలో తమరివి కొన్ని ప్రస్తావనలు గలవు. ఒకసారి ఒక వ్యక్తి హజ్రత్ అబీ బిన్ కాబ్‌తో ప్రయాణ సమయంలో మాకు ఒక కొరడా దొరికింది దానిని మేము ఏం చేయాలని ప్రశ్నించిరి. హజ్రత్ అబీ బిన్ కాబ్ ఇట్లు సమాధానమిచ్చిరి, ఇది ఒక కొరడా మాత్రమే కాని నాకు ఒకసారి వంద దీనార్లు లభించాయి. ఆన్ హజ్రత్ సల్లం (స.అ) వద్దకు వెళ్లి నాకు పడిపోయిన ఈ వస్తువు లభించినదని విన్నవించాను. తమరు (స.అ) దాని గూర్చి నాకు ఒక పడిపోయిన వస్తువు లభించింది ఎవరిదైతే వారు తీసుకోండని ఒక సంవత్సరము వరకు ప్రకటన చేస్తుండమని ఆదేశించారు. ఒక సం॥ తరువాత కూడ దాని యజమాని రాక పోవడం వలన నేను ఆ దీనార్లను తీసుకొని ఆన్ హజ్రత్ (స.అ) వద్దకు మళ్ళీ వచ్చాను. తమరు (స.అ) మరో సం॥ వరకు ప్రకటన చేయమని ఆదేశించారు. మరో సం॥ గడిచిన తరువాత ఎవరూ రానందువలన నేను మళ్లీ తమరి వద్దకు వెళ్ళి సం॥ గడిచిపోయింది ఎవరూ రాలేదని విన్నవించాను. మరో సం॥ ప్రకటన చేయమని హుజూర్ (స.అ) ఆదేశించారు. మూడవ సం॥ ప్రకటన చేసిన తరువాత కూడ ఎవరూ రాకపోవడం వలన నేను నాల్గవ సారి హుజూర్ (స.అ) గారితో విన్నవించాను. ఇక వాటిని నీవు ఉపయోగించుకోవచ్చునని తమరు అనుమతించారు. ఇది వారి భక్తి స్థాయి.

(సహి బుఖారి, కితాబు ఫిల్ లుఖ్తి ....హదీస్ 2437)

ఒకసారి తమరు ఆన్ హజ్రత్ సల్లం (స.అ) తో ఇట్లనిరి, ఓ దైవ ప్రవక్త నేను దువా చేస్తున్నపుడు మీ పై అధికముగా దురూద్ పంపాలని కోరుకుంటాను. దువా లో నాల్గవ భాగం దురూద్ చదవడం ఉత్తమమేనా? నీకు ఇష్టమున్నంత వరకు దురూద్ చదువుము. అంతకంటే ఎక్కువ చదువాలనుకున్నా చదువ వచ్చును. సగ భాగం దురూద్ చదువుట ఉత్తమమేనా?అని హజ్రత్ అబీ బిన్ కాబ్ అడగిరి. నీ ఇష్టం ఎన్ని సార్లైనా చదువుము. అంతకంటే ఎక్కువ చదువుతే ఇంకా మంచిదని ఆన్ హజ్రత్ సల్లం (స.అ) ఉపదేశించిరి. అప్పుడు హజ్రత్ అబీ బిన్ కాబ్ ఇట్లనిరి, మూడింతలో రెండు భాగాలు దురూద్ చదువుట ఉత్తమమేనా? నీ ఇష్టం ఎన్ని పర్యాయములైనా చదువుము అని హుజూర్ (స.అ) అనిరి. అప్పుడు హజ్రత్ అబీ బిన్ కాబ్ తన మనస్సులో గల కోరికను ఇలా వ్యక్త పరిచారు. ఓ దైవ ప్రవక్త నేను నా దువాలో పూర్తిగా దురూద్ చదవాలని కోరుకుంటాను. ఇది వినిన తరువాత ఆన్ హజ్రత్ సల్లం (స.అ) ఇట్లనిరి, నీవు నీ దువాలో అధిక భాగాన్ని దురూద్ చదువుటకు కేటాయించినట్లైతే అల్లాహ్ తాలా నీ బాధలను, దు:ఖాలను దూరము చేయును. నీ తప్పులు మన్నించ బడును. నీ ఈ చర్య దైవ సన్నిదిలో చాలా గొప్ప స్థానాన్ని పొందును.

(సునన్ అత్తిర్మిజి, అబువాబ్ సిఫుతుల్ ఖియామతి, .....హదీస్ 2457)

తమరు పవిత్ర ఖురాన్ ను చాలా ప్రేమించేవారు. తమరు పవిత్ర ఖురాన్ ను అధికంగా పఠించేవారు.తమరు నమ్మకములో కూడా గొప్ప ఖ్యాతిని గడించారు. ఒకసారి ఆన్ హజ్రత్ సల్లం (స.అ) తమరిని జకాత్ చందా వసూలు చేయుటకు మదీనా పట్టణానికి సమీపాన గల బని ఉజుర్, బని సాద్ తెగల వద్దకు పంపిరి. వారిట్లనిరి, నేను అక్కడకి వళ్ళి జకాత్ వసూలు చేసినారు.తిరుగు ప్రయణంలో మదీనా సమీపంలో ఒక వ్యక్తిని కలిసాను. అతని అన్ని ఒంటెల పై ఒక సం॥ వయస్సు గల ఒక్కొక్క ఒంటె జకాత్ ఇవ్వవలసి యుండెను. ఒక సం॥ వయస్సు గల ఒంటెను జకాత్ ఇవ్వమని నేను అతన్ని అడిగాను.వారిట్లనిరి, ఒక సం॥ వయస్సు గల ఒంటెను మీకు ఎలా ఉపయోగపడుతుంది? దాని పై స్వారి చేయలేరు, సామాన్లు ఎత్తలేరు. నేను మీకు ఎక్కువ వయస్సు గల అందమైన ఒంటెను జకాత్ గా ఇస్తాను అది మీకు ఏదైనా పనికి ఉపయోగ పడుతుంది. హజ్రత్ అబీ బిన్ కాబ్ ఇట్లనిరి, నేను న్యాసమును వసూలు చేయుటకు వచ్చిన మధ్యవర్తిని మాత్రమే పెద్ద ఒంటెను ఇవ్వమని అడగలేనని అనిరి. మరోవైపు ఆ వ్యక్తి పెద్ద ఒంటెను తీసుకొమ్మని బలవంతము చేయుచుండెను. అట్లైతే నీవు స్వయముగా వచ్చి ఆన్ హజ్రత్ సల్లం (స.అ) గారితో కలిసి మాట్లాడి ఒంటెను ఇవ్వమని హజ్రత్ అబీ బిన్ కాబ్ అనిరి. ఆ వ్యక్తి హుజూర్ (స.అ) వద్దకు వచ్చి అన్ని విషయాలు వివరముగా చెప్పి పెద్ద ఒంటెను స్వీకరించమని విన్నవించెను. హుజూర్ (స.అ) అతని త్యాగము పై చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తూ నీవు మనస్ఫూర్తిగా ఈ ఒంటెను ఇవ్వదలచినచో అల్లాహ్ తాలా నీకు గొప్ప ప్రతిఫలాన్ని ఇచ్చును.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 7, పుట 139-140)

హజ్రత్ అబీ గొప్ప విద్యావేత్త, పవిత్ర ఖురాన్ జ్ఞానము వారిలో చాలా వుండెను. సమావేశాలల్లో జ్ఞాన సంబంధమైన విషయాలు చర్చించేవారు. అందరిలో వారిది ఉన్నత స్థానముండెను. ఇలాంటి ఉన్నత స్థానం గల అనుచరుల ఔదార్యము నేటికి కొనసాగుతుంది. వారి మాటలతో మనం లబ్ది పొందుతున్నాము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు ఉపదేశించారు. "ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఏ మంత్రదండముండెను? ఏమి చూసుకొని వారీ సత్యము చూపిరి. వారు విగ్రహారాధన, అన్యారాధనను వీడిరి. వాస్తవానికి వారిలో ప్రపంచ కోరికయే లేకుండా పోయెను. వారు దేవున్ని చూడసాగిరి. వారు ఎంతో చురుకుగా దైవమార్గములో త్యాగమైరి. వారిలో ప్రతి ఒక్కరు ఇబ్రాహీమ్‌గా యుండెను. వారు సంపూర్ణ వినయముతో అల్లాహ్ తఆలా వైభవము బహిర్గతము చేయుటకు ఎన్నటికి సాటిలేని పనులు చేసిరి. ధర్మమార్గములో ఆనందముతో బలి అగుటకు ఒప్పుకొనిరి. ఇంతే కాక కొందరు అనుచరులు సత్వరమే అమరులు కాలేదు.

**మిన్‌హుమ్మన్ ఖజా నహబహు వమిన్‌హుమ్ మంయ్యంతజిర్**

అనగా కొందరు అమరులైరి, మరికొందరు అమరత్వము లభించాలని నిరీక్షించుచుండిరి అను సూక్తి మేరకు మా సత్యములో ఇంకా ఏదో తగ్గుదల యున్నదని భావించిరి. వారిట్లనిరి. వీరికి ఇతరుల వలె అవసరాలు లేకుండెనా? సంతానము పట్ల ప్రేమ, ఇతర సంబంధములు లేకుండెనా అని ఆలోచించవలెను. కాని ఈ మత్తెక్కించే ఆకర్షణ వలన వారు ధర్మమునకు ప్రతి వస్తువుపై ప్రాధాన్యతనిచ్చిరి."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 137-138.)

మరల వారిట్లనిరి, " ఖురైష్ విశ్వాసులు మక్కాలో కూర్చొని చేసిన సహాయములో ఇతర జాతుల వారెవరూ లేకుండిరి. వారు విశ్వాస మరియు జ్ఞానభరితమైన శక్తితో సహాయ పడిరి. ఎలాంటి కఢ్గము, బల్లెము ఉపయోగించ లేదు. శారీక వ్యతిరుకతను వారు ఇష్టపడే వారు కాదు. ఇది కేవలము విశ్వాస శక్తి, మరియు జ్ఞాన శక్తి కాంతివంతమైన ఆయుధములు వారి వద్ద వుండెను. వారిలో ఓపిక, సహనము, ప్రేమ, విధేయత, దైవ జ్ఞానము, ధార్మిక యధార్థముల జ్ఞానము వారి వద్ద వుండెను, అది ప్రజలకు చూపించెవారు. బూతులు వినెవారు, బెదిరింపులకు గురయ్యేవారు. ఎన్నో అవమానాలు ఎదుర్కున్నారు.అయినా ప్రేమ మత్తులో ఎలాంటి నష్టాన్ని లెక్క చేయకుండిరి. ఎలాంటి ఆపదలకు భయపడేవారు కాదు. ప్రాపంచిక జీవితము పరంగా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఏముండెను. దేనిని ఆశించి వారు ప్రాణములు, గౌరవములను త్యాగము చేసిరి. తమ జాతితో పాత, లాభదాయక బంధములను విడిచి తెగతెంపులు చేసుకొనిరి. వాస్తవానికి ఒక మహా గొప్ప చక్రవర్తి అయిన నిరుపేద ధర్మమూర్తుని పట్ల ఎంతో నాజూకైన కాలమున విశ్వసనీయతతో ప్రేమ, అనురాగముతో కూడిన హృదయముతో సహకరించిరి. ఆ కాలములో భవిష్యత్తులో అభివృద్ధి చెందు విషయము అటుంచితే స్వయముగా ఆ సంస్కర్త ప్రాణము కూడ కొన్ని రోజులలోనే గాలిలో కలిసిపోయే ప్రమాదముండెను. ఈ విశ్వసనీయత సబంధము విశ్వాస శక్తి వల్లనే యుండెను. అతి దాహము గల వ్యక్తి నిస్సహాయ స్థితిలో తియ్యని చెలిమ వద్ద యున్నట్లు వారు తమ ప్రాణములు సమర్పించుటకు సిద్ధముగా

యుండిరి.”

(ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్ 3, పుట 151-152, అనుబంధము)

సిర్రుల్ ఖిలాఫత్ లో తమరు ఇట్లు ఉపదేశించారు, అరబ్బిలో గలదు దాని అనువాదము ఇలా గలదు.

اعلموا رحمکم الله ان الصحابة کلهم کانوا کجوارح رسول الله صلی الله علیه وسلم وفخر نوع الانسان فبعضهم کانوا کالعیون وبعضهم کانوا کالآذان وبعضهم کالأیدی وبعضهم کالأرجل من رسول الرحمان وکل ما عملوا من عمل أو جاهدوا من جهد فکانت کلها صادرة بهذه المناسبات و کانوا یبغون بهامرضاة رب الکائنات رب العالمین۔

(సిర్రుల్ ఖిలాఫత్, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 341).

అల్లాహ్ మిమ్ముల్ని కరుణించుగాక! ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులందరు వారి అవయవాల వలె నుండేవారు. మానవజాతి గర్వపడేంత గొప్పవారు. వారిలో కొందరు దైవ ప్రవక్త కు కళ్ళ లాంటివారు, మరికొందరు చెవుల లాంటివారు, మరికొందరు చేతుల లాంటివారు. మరికొందరు కాళ్ల లాంటివారు. ఆ అనుచరులు చేసిన పనులన్ని ఆ అవయవాల కనుగునంగా చేసినవే. దైవ ప్రీతిని పొందుటయే వారి ఉద్దేశము.

(సిర్రుల్ ఖిలాఫత్, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 341).

ఈ ప్రకాశవంతమైన నక్షత్రముల అడుగుజాడలలో నడుచుచు మనము అల్లాహ్ తఆలా అతని ప్రవక్తను ప్రేమించు వారయ్యేటట్లు అల్లాహ్ తఆలా మనందరిని అనగ్రహించుగాక! మన ప్రతి పని అల్లాహ్ తఆలా ప్రీతిని పొందే విధముగా యుండుగాక!

నమాజుల తరువాత నేను గౌ॥ డీఫెన్ థోలర్ గారి సతీమణి అయిన గౌ॥ అరీషా డీఫెన్ థోలర్ పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును. వారు ప్రస్తుతం బేనిన్‌లో నివాసముంటుండిరి. 11 డిసంబర్ తేదీన బేనిన్‌లో అకస్మాత్తుగా గుండె పోటుతో 62 సంవత్సరముల వయసులో మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత ఒక బ్యాంక్ లో ఉద్యోగం చేస్తుండేవారు. 2002 సం॥లో నాల్గవ ఉత్తరాధికారి అనుమతితో డచ్ అహ్మదీయుడైన ఫహీం డీఫన్ తోలర్ గారితో వివాహం జరిగింది. ఆ సమయంలో ఆవిడా ఇస్లాం ను స్వీకరించలేదు. కాని అహ్మదియ్యా సంస్థను ఇష్టపడేవారు. వివాహం తరువాత అనుభవం కొరకు రమజాన్ ఉపవాస వ్రతాలు పాటించారు. ఫహీం సాహిబ్ ఆవిడ భర్త డచ్ అహ్మదీ ఇట్లనిరి, ఒకసారి సంభాషణ మధ్యలో ఆవిడా ఏడవ సాగెను. నేను ఏమైన కఠినంగా మాట్లాడినానా? అని ఆలోచించాను. దీనికి కారణం ఆవిడ ఇలా చెప్పారు, నాతో జమాత్‌ను పోల్చుకున్నాను నాకు జమాత్ కు చాలా భేదముందని అర్థమైంది. నేను ఎప్పటికీ అహ్మదీ ముస్లింను కాలేనే బాధ నాలో దు:ఖాన్ని తెప్పించిందరి వారు అన్నారు. ఫహీం గారితో గేంబియా వెళ్ళినపుడు అక్కడ జమాత్ పనులను చూసి చాలా ప్రభావితం అయ్యారు. అక్కడ ఫహీం గారు వారికి బైత్ ఫారం ఇచ్చారు, అది చదివిన తరువాత కూడ నేను దీని పై సంతకం చేయలేను అని అన్నారు. కాని తరువాత వారు 18 మార్చి 2006న బైఅత్ చేసిరి. ఖిలాఫత్‌ను అమితంగా ప్రేమించేవారు. జమాత్ పనుల్లో వారు తమ భర్తకు సహాయం చేసేవారు. హాలెండ్ జమాత్ నకు ప్రెస్ సెక్రెటరిగా కూడ బాధ్యతలు నిర్వహించారు. అనువాద పనులల్లో కూడ వారు వారికి సహాయ పడేవారు. వసియ్యత్ గూర్చి తెలుసుకొని నా ప్రసంగం విని వెంటనే వసియ్యత్ చేసినారు. 2009లో వారు తమ భర్త ఫహీమ్ గారితో కలిసి జీవితము సమర్పించి హ్యుమేనిటి ఫస్ట్ ఆధ్వర్యములో స్థాపించబడిన అనాథాశ్రమమును నిర్వహించుటకు బేనిన్ ఆఫ్రీకా వెళ్లిపోయిరి. ఇది తొందరపాటు నిర్ణయం అనిపించేది. ఎందుకనగా వారికి బ్యాంక్‌లో మంచి ఉద్యోగం వుండెను. దానిని వదిలి వెళ్లారు. అక్కడి హాలెండ్ మురబ్బి ఇంచార్జ్ గారు అక్కడ పరిస్థితిలు మీకు అనుకూలంగ వుండవు. మీరు మరో సారి ఆలోచించి నిర్ణయించుకోండని చెప్పారు. కాని వారు మురబ్బీ సాహిబ్ నేను అన్ని ఆలోచించి నిర్ణయం తీసుకున్నాను నాకు ఇవన్ని విషయాలు చెప్పకండి అని అన్నారు. వారి బంధుమిత్రులు కూడ వారికి ఇలా చెప్పారు, నీవు ఆఫ్రికా వెళ్ళినావు వారు జమాత్ ను ఒక కంపెనిగా భావించి కంపెనీలు దివాళ తీస్తాయి. ఆ తరువాత నీ పరిస్థితి ఇటు అటు కాకుండా అవుతుంది. వారు తమ క్రైస్తవ బంధువులకు ప్రగాఢ విశ్వాసం తో ఇలా సమాధానమిచ్చారు. జమాత్ అహ్మదియ్యా దివాళ తీసిపోయే కంపెని కాదు. నేను మరణించాక ఇదే అనాథాశ్రమంలో నన్ను ఖననం చేయుట ఇష్టపడుదును. యూరోపియన్ సమాజములో పెరిగి పెద్దలైరి. చాలా మంచి ఉద్యోగము చేయుచుండిరి. అయినను ఆఫ్రీకాలో చాలా కఠినమైన పరిస్థితులలో ఎంతో చక్కగా తమ సమర్పితమును నెరవేర్చిరి. చాలా బాధ్యాతాయుతంగా తమ విధులను నిర్వహించిరి. నమాజులను తప్పక చదివేవారు. అహ్మదియ్యా జమాత్ లో చేరాక క్రమం తప్ప కుండా నమాజ్‌లు చేయుచు తహజ్జుత్ నామాజ్ కూడ చేసేవారు. నమాజ్ ను ఎప్పుడూ విడిచేవారు కాదు, సమయానికి నమాజ్ నమాజ్ చదువాలని ఇతరులకు కూడ బోధించేవారు. ప్రసంగము చాలా శ్రద్ధగా వినేవారు. ఖుత్బాలో చెప్పిన మాటలన్నింటిని ఆచరించుటకు ప్రయత్నించేవారు. ఇస్లాం, అహ్మదియ్యత్ తో ఎనలేని ప్రేమ వుండేది. అహ్మదీయులు ఇస్లాం బోధనలు ఆచరించకపోతే వారు చాలా బాధ పడేవారు. ఎందుకనగా వీరు అహ్మదియ్యులై కూడ ఇస్లాం బోధనలను ఆచరించుట లేదు. క్రమం తప్పకుండా ఖురన్ పఠనము చేసేవారు. అనువాదము, విశ్లేషణ తో అర్థము చేసుకొనుటకు ప్రయత్నించే వారు. వారికి సంతానము లేకుండెను. అనాథాశ్రమం ఇంచార్జ్‌గా వుండెను. వారినే తన పిల్లలుగా భావించారు. హ్యూమెనిటి ఫస్ట్ అహ్మద్ యహ్యా ఇలా ఇట్లనిరి, నేను అక్కడికి వెళ్ళినపుడు ఆ ఆశ్రమంలో రెండు మాసాల నుండి పన్నెండు సం॥ వయస్సు గల పిల్లలుండేవారు. సిబ్బంది వున్నా కూడ నేను వారిని ఎల్లప్పుడు రెండు నెలల అనాధ శిశువును ఒడిలో ఎత్తుకున్నదే చూశాను. పిల్లలో నుండి ఎవరైన అనారోగ్యం పాలైతే వారి గురించి బెంగ పడేది. వారికి ప్రత్యేక ఆహారం, మరియు మందులు ఏర్పాటు చేసేది. పిల్లల ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో ఏమైన శ్రద్ధ వహించవలసిన విషయం ఉన్నచో ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారు. మరల ఇట్లనిరి, మీ వ్యక్తిగత అవసరాలు ఏమైన వున్నాయా? అని ఎప్పుడు అడిగినా వారి సమాదానం ఇలా వుండేది, మేము సమర్పితము చేసినాము. మాకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు అల్లాహ్ తాలా కు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అనాధ పిల్లలకు సేవ చేయు అవకాశం లభించింది, మేము చాలా సంతోషంగా వున్నాము. మా గురించి ఎలాంటి ఆందోళన చెందకండి. కాని సంస్థకు సంబంధించిన ఏదైన విషయం అయితే వెంటనే శ్రద్ధ వహించాలని కోరేవారు. అదేవిధముగా హ్యూమెనిటి ఫస్ట్ చైర్‌మన్ అత్‌హర్ జుబైర్ గారు ఇట్లనిరి, వారి భర్త ఫహీం గారు నాతో ఇలా అన్నారు, మొదటి నుండి వారికి లాటరి ఆట చాలా ఇష్టం. యూరప్ దేశంలో లాటరి ఆట ఒక ఆచారం. ఇస్లాం లో ఇలాంటి ఆటలు నిషేధం అని తెలియగానే ఆవిడా దానిని వదిలేశారు. లాటరిలో పెట్టే సొమ్మును ప్రతివారం మసీదు చందాలో ఇవ్వడం మొదలెట్టారు.

వారు ఇట్లనిరి, పర్యటనల వివరాలు నాతో అడిగి తెలుసుకొనే వారు. పర్యటన వివరాలు వింటు చాలా ఉత్సాహపడేవారు. అతిథి మర్యాదలు చేసేవారు. అందరితో ప్రేమతో మరియు గౌరవంగా వ్యవహరించేవారు. ఈ ప్రేమ, గౌరవం వలనే వారి వీదివారు ఆవిడను మామా అని పిలిచేవారు. క్రమం తప్పకుండా చందా చెల్లించేవారు. పోర్‌తానో ప్రాంత ముబల్లింగ్ గారితో రెండు మూడు సార్లు ఇలా అన్నారావిడ సమయానికి నా చందా తీసుకొండి. తన వసియ్యత్ చందా త్వరగా చెల్లించేవారు. బైతుల్ ఫుతూహ్ నవ నిర్మాణము కై చందా ప్రకటన చేసినప్పుడు అందులో కూడ ఆవిడ సంతోషంగా పాల్గొన్నది. చందాల వివరాలు తెలుసుకొనుచుండేవారు. అహ్మదియ్యా దారుల్ ఇక్రామ్ ఆనాథాశ్రమములో చాలా శ్రద్ధగా, వినమ్రతతో విధులు నిర్వహించేవారు. చిన్న చిన్న పిల్లలను ఎత్తుకొని తిరిగేవారు. వారిని అన్ని రకాలుగా చూసుకునేవారు. వారి మరణము వలన ఆనాథాశ్రమ పిల్లలు ఇప్పుడు ఆనాథులైనారని నేను భావించుచున్నాను. అల్లాహ్ తఆలా వారి స్థాయిని పెంచుగాక! వారిని కరుణించి, క్షమించుగాక! ఇంతటి విశ్వసనీయత గల సమర్పితమును అర్థము చేసుకునే వారిని ఇంకా అల్లాహ్ తఆలా జమాఅత్‌నకు ప్రసాదించుగాక! (ఆమీన్).

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి.**

**సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.**

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే 3 న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ ఆంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నాఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఏప్పుడైతే వారి గృహాలలో ఆంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాధ్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వచనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్దముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్దుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి.

**(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**

( 16 వ పేజి తరువాత చదువుము)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా సైపరిస్ అధ్యక్షుల వారి శ్రీమతిని, వారి మనుమరాలిని ( వీరు ఇరువురు మొదటిసారిగా జల్సాలో పాల్గొన్నారు.) మీకు జల్సా సాలాన ఎలాంటి స్ఫూర్తినిచ్చింది అని అడిగి తెలుసుకొనగా, " జల్సాలో పాల్గొనడం వలన మాకు ఎంతో ఆనందం కల్గించింది. మా జీవితంలో ఇదోక అద్భుత అనుభూతి. మేము మొదటి సారిగా ఇంత పెద్ద సంఖ్యలో జమాఅత్ సభ్యులు ఏకం కావటంను చూశాము. పరసర వాతవరణం కూడ ఎంతో చక్కగా ఉన్నది. నలువైపుల ప్రశాంతత నెలకొన్నది. ప్రతి ఒక్కరు సేవలో నిమగ్నమై ఉన్నారు. మాకు ఎన్నో సౌకర్యాలను కల్పించారు" అని వారు సమాధానం ఇచ్చిరి.

సైపరిస్ సదర్ గారు గతంలో ఒక సారి యూ.కేకు వచ్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలుసుకొను భాగ్యమును పొందిరి. అంతేగాకా వారు జమాఅత్ అతిథులుగా ఆతిథ్యంను కూడ పొందిరి. కాని వారు జల్సా సాలాన పాల్గొనడం ఇదే మొదటి సారి. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: " జల్సాలో నేను మొదటి సారిగా పాల్గొన్నాను. ఇక్కడ చాలా విషయాలను నేను నేర్చుకున్నాను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగాలు మమ్ము ఎంతగానో ప్రభావితం చేశాయి. నేను తిరిగి వెళ్ళి మా చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలకు జల్సా విశిష్టతలను గూర్చి తెలియజేస్తాను".

సైపరిస్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి భేటి 1 గంట, 20 నిమిషాల వరకు కొనసాగింది. ఆ తరువాత సభ్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందారు.

**ఇండోనేషియా బృంధంతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

ఆ తరువాత ఇండోనేషియా నుండి వచ్చిన ఇద్దరు ప్రొఫేసర్లు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తోభేటి అయ్యే భాగ్యమును పొందారు.

ప్రొఫేసర్లలో ఒకరు డాక్టర్ అబ్దుర్రహీం యూనుస్ గారు గలరు, వీరు అల్లాహుద్దీన్ ఇస్లామిక్ స్టేట్ యూనివర్సిటి మాక్సార్‌లో ఇస్లామిక్ హిస్ట్రిలో ప్రొఫేసర్‌గా పని చేయుచున్నారు. మరొకరు డాక్టర్ అబ్దుల్ లతీఫ్ జూరి గారు, వీరు అంటాసరి ఇస్లామిక్ స్టేట్ యూనివర్సిటి బంజర్‌మాసెన్ లో ప్రొఫేసర్‌గా పని చేయుచున్నారు. ఈ ఇద్దరు అతిథులు తమను పరిచయం చేసుకున్నారు. ఆ తరువాత వారి ప్రాంతములో గల జమాఅత్ సభ్యులతో వారికి సత్సంబంధాలు ఉన్నాయని కూడ తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారి ఇరువురితో జల్సా సాలాన మీకు ఎలాంటి స్ఫూర్తిని ఇచ్చిందని అడిగి తెలుసుకోగా, వారు " జల్సా ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఇక్కడ అందరి స్వచ్ఛంధముగా సేవలు అందిస్తున్నారు, పైగా వారందరు విద్యావేత్తలు, ఈ విషయం మమ్ము ఎంతో ఆశ్చర్యమునకు గురి చేసింది. మరే ప్రాంతాలలో మేము ఇలాంటి సేవాదృక్పథంను చూడలేదు. మీరో ఎంతో శాంతిప్రియులు, ఇంత పెద్ద మొత్తములో ప్రజలు ఏకమైనను ఎలాంటి తగాదలు, త్రోపులాటలు జరుగుటను మేము చూడలేదు. " అని సమాధానం ఇచ్చిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " మేము అందరికి శాంతి సందేశమును ఇస్తున్నాము, మేము ప్రజలకు జీవితాన్ని ఇస్తున్నాము కాని వారి ప్రాణాలను తీసుకోవడం లేదు" అని తెల్పిరి.

ఇద్దరు ప్రొఫేసర్ల భేటి కార్యక్రమము హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో 1 గంట 30 నిమిషాల వరకు కొనసాగింది. తరువాత ఆ ఇరువురు అతిథులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందినారు.

(రాబోవు సంచికలో)

**EDITOR**
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
**SUB EDITOR:**
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

*The Weekly* **BADAR** *Qadian* బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

**POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 01 Feb 2018 Issue No. 5**

**MANAGER**
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)**

# జల్సా సాలాన ఇంగ్లాండ్ 2017 సందర్భముగా సయ్యదానా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి కార్యక్రమాలు.

## జమాఅత్ అహ్మదీయ మానవజాతి అంతటికి ఒక ఉదాహరణ.

" నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్దులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. " **(హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ డుప్లాన్ గారు).**

" జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు." **(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)**

" ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం."

**(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫేసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )**

" జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. "

**(గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ ఫాస్టరు.)**

**(నివేదిక : అబ్దుల్ మాజిద్ తాహిర్, ఎడిష్నల్ వకీలు త్తబ్‌షీర్, లండన్.)**

**(జులై 31, 2017. సోమవారం.) 3వ భాగం.**

కిరోషియా బృంధంలో గల "అంతర్జాతీయ వ్యాపార నిర్వాహణకు చెందిన" ఒక విద్యార్థి మారిన్ క్రిష్టోలోవిక్ గారు కూడ జల్సాలో పాల్గొనిరి. వారు జల్సా నిర్వాహణను చూసి, జమాఅత్ సభ్యుల ప్రేమాభిమానాలు, స్వచ్ఛతతో చాలా ప్రభావితులైరి. వారిట్లనిరి: జల్సా సమయంలో చిన్న పిల్లలు ఎంతో అభిమానంతో, స్వచ్ఛతతో నీళ్ళను పంపిణి చేస్తున్న దృశ్యం, వాతవరణం అనుకూలముగా లేకున్నను ట్రాఫిక్‌ను అదుపులో పెట్టుచూ, పార్కింగ్ నిర్వహిస్తున్న విధానం, పరిసర ప్రాంతాలను పరిశుభ్రముగా ఉంచే కార్యక్రమము మొ॥నవి నాపై చెరగని ముద్రను వేశాయి. మరల వారిట్లనిరి: నేను మొదటి సారిగా అహ్మదీయ జమాఅత్ జల్సాలో పాల్గొన్నాను. కాని ఈ జ్ఞాపకాలను నేను నా జీవితమంతయు మర్చిపోలేను.

కిరోషియా బృంధంలో ఆర్థిక శాస్త్రమును చదువుచున్న ఒక విద్యార్థిని కూడ గలదు. వారిట్లనిరి: నేను మొదటి సారిగా ఈ జల్సాలో పాల్గొన్నాను. అహ్మదియ్య జమాఅత్ స్వచ్ఛమైన ఇస్లాంను వ్యాపింప జేయుచున్న విధానం మరియు సహనం, ఓర్పు, ప్రేమాభిమానాల పాఠాలను నేర్పుచున్న విధానలవైపు ఇతర ముస్లింలు కూడ శ్రద్ధ చూపించవలసిన అవసరం ఎంతైన గలదు. అహ్మదీయ సందేశం సత్యవంతమైనది. ప్రభావవంతమైనది. ఇతర ముస్లింలు అతి తర్వగా తమ తప్పును తెలుసుకుంటారు, మరియు అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాంను వారు స్వీకరించెదరని నేను భావిస్తున్నాను.

మెసిడోనియా నుండి వచ్చిన ఒక పాత్రికేయులు " టోని ఆయివోసకి" గారు రెండవ సారి జల్సాలో పాల్గొనిరి. వారు తమ అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి: వర్షం వలన అనేక సమస్యలు ఎదురైతాయని నేను భావించాను. ఎందుకనగా గత సంవత్సరం వాతవరణం చాలా బాగా ఉంది. కాని జల్సా నిర్వాహకులు ఈ సమస్యను ఎంతో అద్భుతముగా పరిష్కరించారు. అదే విధముగా హోటల్‌లో చేసిన బస ఏర్పాట్లు, రవాణ ఏర్పాట్లు ఎంతో అద్భుతముగా ఉన్నాయి. ఒక పాత్రికేయునిగా నేను అన్ని చోట్లకు వెళ్ళి, రికార్డింగ్ చేసే అనుమతి కూడ నాకు కల్పించారు. అంతర్జాతీయ మీడియా కూడ జల్సా విషయంలో మాకు చాలా సహాయంను అందించింది. మేము రికార్డింగ్ చేయలేని వీడియోలను కూడ వారు మాకు అందించిరి. అహ్మదీయులు ఉగ్రవాదుల విషయంలో చాలా ఆవేదనతో ఉన్నారనే విషయంను, ఇలా దాడులు చేసేవారికి అహ్మదీయులు ఏ మాత్రం సహాయం చేయరనే విషయం కూడ నేను జల్సాలో పాల్గోన్నందున తెలుసుకున్నాను.

కిరోషియా మరియు మెసడోనియా బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి భేటి 1 గంట 10 నిమిషాల వరకు కొనసాగింది. ఆ తరువాత సభ్యులందరు ఒక్కొక్కరుగా ఫోటోలు తీయించుకున్నారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కార్యలయమునకు వెళ్ళిరి. అక్కడ కార్యక్రమము ప్రకారం సైపరిస్ బృంధ సభ్యులతో భేటి అయ్యారు.

**సైపరిస్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

సైపరిస్ నుండి అక్కడి జమాఅత్ అధ్యక్షులు రమి షేర్ జెబ్రిన్ అల్ జబారి గారు తన భార్య మరిము మనుమరాలితో జల్సాలో పాల్గొనుటకు వచ్చిరి.

**( 15 వ పేజిలో చదువుము)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz